0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 242 విశాఖపట్నం, 11 జూలై 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

రుషికొండలో ఎంట్రీ ఫీజు లేదు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జూలై 10 రుషికొండపై ప్రవేశానికి విధించిన రూ. 20ల ప్రవేశరుసుం జనం నుంచి వచ్చిన నిరసన సెగతో వైసీపీ సర్కారు వెనకడుగు వేసింది. గత మూడు రోజులుగా సామాజిక మాధ్యమాల్లో తీవ్ర నిరసన వెల్లువెత్తడమే కాకుండా సందర్శనకు వెళ్లిన వారు కూడా తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేయడంతో వైసీపీ నేతలు పునరాలోచనలో పడ్డారు. ఎంతలా అంటే ఆదివారం మంత్రి విలేకర్ల సమావేశంలో క్షణాల్లో మాట మార్చారంటే నగర వాసుల నిరసనలకు ఎంతగా భయపడ్డారో అర్థమవుతోంది. వాటన్నిటినీ మరుసటి రోజుకు శుభ్రం చేయాలి. ఇందుకోసం పారిశుధ్య సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించాలి. వీరికి జీతభత్యాలు ఇవ్వాలి. గత మూడేళ్లుగా ఏ ఫీజుల లేకుండానే ఇప్పటి వరకు కొనసాగింది. కార్పొరేషన్ వాళ్లే పర్యా వరణ రహితంగా ఆ బీచ్ ను చూసుకునేవారు. నిర్వహణ కష్టతరమవడంతో ప్రయివేటు కు అప్పగించాలని రెండు, మూడు సార్లు టెండర్లు పిలిచారు. ముందుకు ఎవరూ రాలేదు. చివరకు వచ్చిన ప్రతి వ్యక్తి నుంచి రూ.20లు వసూలు చేసే ఒప్పందంతో ఓ కాంట్రాక్టర్ వచ్చారు. ఇందుకు అనుగుణంగా ఈ నెల 11వ తేదీ నుంచి (మంగళవారం) నుంచి ఈ ఫీజు వసూళ్లు చేయాలి. ఇంతలోనే మంత్రి అదేమీ లేదనడంతో పర్యటకులు ఊపిరిపీల్చుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ ఇది ప్రజా విజయమని పేర్కొన్నారు.

మీరు సేవలు చేయండి- నేను కూడా కలిసి పనిచేస్తా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రోటరీ ఇంటర్నేషనల్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని, కరోనా సమయంలో రోటరీ సభ్యులు అందించిన సహకారం మరువలేనిదని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ప్రశంసించారు. దేశంలో పోలియో నిర్మూలన విజయవంతం అవడానికి ప్రధాన కారణం రోటరీ సేవలేనని, రోటరీ ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలన విషయంలో అందిస్తున్న సేవల ఫలితంగా ఇప్పుడు కేవలం పాకిస్థాన్‌లో ఒకరికి, అఫ్ఘనిస్థాన్‌లో

(మిగతా 2లో)

ఉత్తరాదిలో భారీ వర్షాలకు 15 మంది మృతి

ఉత్తరాదిలో భారీ వర్షాలు, వరదల వల్ల మూడు రోజుల్లో 15 మంది చనిపోయారు. చాలా ప్రాంతాల్లో జనజీవనం స్తంభించి పోయింది.

హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు రావడం వల్ల ఇల్లు ధ్వంసమయ్యాయి.

పొరుగున ఉన్న ఉత్తరాఖండ్‌లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ కూడా అనేక నదుల నీటి మట్టాలు ప్రమాద స్థాయిని దాటాయి.

దిల్లీలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో స్కూళ్లను మూసివేశారు.

నగరంలోని కొన్ని ప్రాంతాలలో వర్షపు నీరు ప్రమాదకరంగా మారింది.

మూసుకుపోయిన కాలువలు, మునిగిపోయిన రోడ్ల నుండి నీరు అధికంగా రావడంతో బస్తీవాసులు ఇబ్బంది పడ్డారు.

చాలా మంది వరద నీటిలోనే వాహనాలు నడపాల్సి వచ్చింది. కొన్నిచోట్ల ట్రాఫిక్ జామ్‌లలో చాలా గంటలు గడపవలసి వచ్చింది.

వర్షాలకు దేశ రాజధాని తట్టుకోలేక పోయిందని పలువురు దిల్లీ వాసులు సోషల్ మీడియాలో అసంతృప్తి వ్యక్తం చేశారు.

అస్సాం, నాగాలాండ్ సహా అనేక ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇటీవలి రోజుల్లో భారీ వర్షాలు కురిశాయి. అస్సాంలో వరదల కారణంగా వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

ఉత్తరాదిలో రానున్న రోజుల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది.

ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో అనేక ప్రాంతాలకు మిగతా ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడటంతో ఒక

(మిగతా 2లో)

జగనన్నకు చెబుదాం అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారంపై

(మిగతా 2లో)

రాజకీయాలపై జస్టిస్ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు!

రాజకీయాలపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో జరుగుతున్న 23వ తానా మహాసభల్లో జస్టిస్ రమణ ప్రసంగించారు. రాజకీయాల్లో వికృత ఘటనలు చూస్తున్నామని, పార్టీల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారని ఆయన అన్నారు.

ప్రజలతో సంబంధం లేనివారు పార్టీలెలా నడుపుతారని జస్టిస్ ఎన్వీ రమణ ప్రశ్నించారు. రాజకీయాల్లో ప్రమాణాలు పూర్తిగా పడిపోతున్నాయని అన్నారు. సోషల్ మీడియాలో స్త్రీలను అసభ్యంగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

"దుష్ప్రచారమే ఎన్నికల వ్యూహంగా మారింది. మేనిఫెస్టో గురించి మాట్లాడే అవకాశమే

(మిగతా 2లో)

పరిశుభ్రత తోనే ఆరోగ్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ 18వ వార్డు పరిధిలోని ఎం.వి.పి. డబల్ రోడ్డు, సమతా కాలేజ తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ నిరంతరం జరుగుతుందని, అయినా కొన్ని ప్రాంతాలలో

(మిగతా 2లో)

భాజాపాలో నూతనోత్తేజం కలుగుతుందా ?

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి అంటే బీడు భూమిలో సాగుచేయడం వంటిదని ఆ పార్టీ నేతలు చెప్పుకుంటూ ఉంటారు. భూమి అయితే ఉంది కాని సేద్యానికి తగిన నీటివనరులు లేవు అని దీని అర్థం. రాష్ట్ర భాజపాలో పార్టీని ఆర్థికంగా ఆదుకోగల నేతలు తక్కువ. రాజకీయ పార్టీ అంటేనే డబ్బు ఖర్చుతో ముడిపడి ఉంటుంది. పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలు, జమిందార్లు, కాంట్రాక్టర్లు, కోట్లలో బ్యాంకులకు కన్నం వేసినవారు వారివారి వ్యవహారాల సాగుబడి నిమిత్తం రాజకీయాల్లో చేరుతున్నారనేది వాస్తవం. రాజకీయాల ద్వారా ప్రభుత్వ పెద్దల నుండి రక్షణ పొందడం, ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టడం, నేరగాళ్లకు అండగా నిలవడం, రాజకీయాలలో సాంప్రదాయంగా మారింది. నేతల అడుగులకు మడుగులొత్తుతూ అధికారులు వారి చేతిలో కీలుబొమ్మలుగా మారిన తరువాత ప్రజల్లో ఆశాంతి ప్రారంభమైంది. ఇలాంటి సందర్భాలలో అన్యాయాలను ప్రశ్నించేవారికి, ఎదిరించేవారికి రక్షణలేకుండా పోయింది.

ఈ పరిస్థితులను అర్థం చేసుకున్న రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రస్తుత ప్రభుత్వంపై ఎటువంటి విమర్శలు చేయడం లేదు. అంతేకాక పెద్దమనిషి తరహాగా తాము ఇళ్లల్లో కూర్చుంటే ఎన్నికల సమయంలో ప్రజలు వారంతా వారుగా పిలిచి పాటీకి నిలిపి ఓట్లు వేస్తారని కలలుగంటున్నారు. రాష్ట్రంలో ఏ అవసరం వచ్చినా బీజేపీ నాయకులను మినహా ఎవ్వరినైనా కలిస్తే పని అవుతుందని ప్రజల్లో నమ్మకం ఉంది.

ఇప్పటివరకు కన్నాలక్ష్మీనారాయణ ఒక తరహాలో పార్టీని నడిపిస్తే ఆయన తరువాత సోమువీర్రాజు కొయ్యగుఱ్ఱం పగ్గాలు చేతబట్టి ఆరేళ్లుగా ఊగుతూనేఉన్నారు. కానీ అంగుళం కూడా ముందుకు వెళ్లలేకపోయారు. అప్పుడప్పుడు తానింకా పదవిలో ఉన్నానని జనానికి తెలియజేయడం కోసం పత్రికా సమావేశాలు పెట్టి ఆవేశంతో ఊగిపోతూ ఉంటారు. నేను లేవలేదు కాని లేస్తే నా అంతటి మొనగాడు లేడని సవాల్ చేస్తూ ఉంటారు. క్రమశిక్షణ పేరుతో పార్టీలో చాలామంది యువకులలో ఉన్న ఉత్సాహాన్ని నీరుగార్చేశారనే పేరు ఆయనకు ఎలా వచ్చిందో తెలియదు కానీ వాస్తవం మాత్రం అదే. దీనిభావం క్రమశిక్షణా అనేది అన్ని భాజపా నగర కార్యాలయాలలోను విలయతాండవం చేస్తూ ఉంటుంది. సాధారణ కార్యకర్తలు బిక్కుబిక్కుమంటూ ప్రధానమంత్రిని చూసినట్లుగా జిల్లా నాయకులను చూసి భయపడిపోతూ ఉంటారు. ఆయా నాయకులు కూడా ఇలాంటి భయాలను చూసి మీసాలు మెలేస్తూ అదంతా తమకు వారు ఇస్తున్న గౌరవంగా భావించి లోలోపల సంబరపడిపోతూ ఉంటారు.

కేంద్రంలోనూ, అనేక రాష్ట్రాలలోనూ భాజపా అధికారంలో ఉంది కనుక విశాఖపట్నంలో ఏదైనా పనిపై వచ్చిన కొందరు పార్టీపెద్దలు పార్టీ కార్యాలయాన్ని సందర్శిస్తూ ఉంటారు. ఆరోజు మాత్రం కార్యాలయం కళకళలాడుతుంది. కార్యకర్తలు కూడా బాగానే కనబడతారు. అతిథులు ఎందుకు వచ్చారో వీరికి తెలియదు. ఇక్కడ ఏం జరుగుతోందో వారికి తెలియదు. అకస్మాత్తుగా మీడియా సమావేశం ఏర్పాటు చేస్తారు. ఏ పార్టీకి లేని విధంగా ఇక్కడ అత్యాధునిక ఆటోమేటిక్ ఆహ్వాన విధానం ఉంది. పడేవే ఫొన్లలో రికార్డెడ్ మెసేజ్ పంపి సమావేశానికి హాజరయ్యే వరకు విలేఖరులను వాయిస్తారు.

తీరా సమావేశానికి హాజరైన పాత్రికేయులకు పెద్దగా రుచించే వార్తలేవి కనబడవు. నగరానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న భాజపా బీచ్ రిసార్టు (అదే పార్టీ కార్యాలయం) ఆయాన పడుతూ వెళ్లినవారికికూడా పార్టీ క్రమశిక్షణ అంటే ఏమిటో అర్థమవుతుంది. ఈసురోమంటూ వెనుదిరిగిన విలేఖరులకు మళ్లీ రెండురోజులకే ఇటువంటి వాయింపు తిరిగి మొదలవుతూ ఉంటుంది. అసలు పత్రికలను, టీవీలను ఇలా ఉచితంగా పదేపదే వినియోగించుకోవడానికి వీరికి మనస్సు ఎలా ఒప్పుతుందో అర్థంకాదు. కిలో మీటర్ దూరం ఆటోలో వెళ్లాలంటే 50 రూపాయలు ఖర్చయ్యే విశాఖపట్నంలో మీడియాను అందరూ ఉచితంగానే వాడేసుకుంటున్నారు. అసలు ఈ మీడియా ఏ జన్మలో ఏ పాపం చేసుకుందోగాని వెర్రివాడి భార్య వాడవదిన అనే చందంగా అందరికీ లోకువగానే ఉంది. 50 మందిని పిలిచి సమావేశం ఏర్పాటు చేస్తారు కాని కనీసం తమ వార్త కోసం పత్రికలను కూడా వీరు కొనరు. టీవీ ఛానల్స్ చూడరు. కానీ మీడియా మాత్రం ఎండలో పెట్రోమాక్సులైట్లు వెలిగించుకుంటూ సమాజాన్ని ఉద్ధరిస్తున్నట్లుగా సంబరపడిపోతూ ఉంటుంది.

ఇక బీజేపీ చాలాచోట్ల స్థానిక నాయకత్వాలను మార్చబోతోందని, ఈసారైనా తమకు అవకాశం లభిస్తే పార్టీ కోసం విశేషంగా కృషి చేయాలని కొందరు సీనియర్ నాయకులు ఆశపడుతున్నారు. 13వ తేదీ దగ్గుబాటి పురందేశ్వరి పార్టీలో రాష్ట్ర అధ్యక్ష పదవి స్వీకరిస్తే ఆమె తమను అర్థం చేసుకొని తగినట్లుగా పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తారని కొందరు ఆశావహులు విజయ వాడకు పయనమవుతున్నారు. పురందేశ్వరి చాలా మంచి వ్యక్తి అని, ఎవరు ఏది చెప్పినా ఓపికగా వింటారని, గాయపడిన మనస్సుకు ఓదార్పు కల్గిస్తారని, పార్టీలో నిర్లక్ష్యం చేయబడుతున్న వీరవిధేయులందరికీ మంచి అవకాశాలు కల్పిస్తారని చాలామంది ఆశపడుతున్నారు.

రాజకీయం అంటే ఎంతపదునైనదో ఆమెకు తెలియదని, ఆమెను కళ్లలోనే శాసించి కదలనీయకుండా ఉంచగలిగే నాయకుడు ఇంకా భాజపాలో మన రాష్ట్రంలో కొందరు ఉన్నారని, ఒకవేళ ఆమె వారి మాట వినకుండా ఉంటే కేంద్రంలో ఉన్న నాయకులతో తమకు ఉన్న పరిచయాలను వినియోగించుకొని ఆమెపై చాడీలు చెప్పి తలనొప్పి కల్గిస్తారని ఒక వర్గం భావిస్తోంది. దుష్టులే యుద్ధం చేసే ముసుగు మనస్తత్వం గల కొందరు నాయకులు కారణంగానే రాష్ట్రంలో భాజపా బతికబట్ట కట్టలేకపోతోందని, వీరిని కేంద్ర నాయకులు కనిపెట్టలేకపోతున్నారని, వృద్ధులైన కొందరు నాయకులను అదుపుచేస్తే తప్ప భాజపా రాష్ట్రంలో ఎదగలేదని చాలామంది బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

జనసేనతో పొత్తు ఉండి కూడా భాజపా కొంచెం కూడా ముందడుగు వేయలేకపోవడానికి కారణం ఈ సీనియర్లేనని, వారి కారణంగానే జనసేన మద్దతును స్థానిక ఎన్నికలలో వినియోగించుకోలేకపోయారని చెప్పుకుం టున్నారు. ప్రధానమంత్రి విశాఖ నగరంలో బహిరంగ సభలో ప్రసంగిస్తే ఆ సభకు జనసేన నుండి ఒక్కరు కూడా హాజరుకాలేదు. భాజపా నాయకులు వారిని ఎవ్వరిని పిలిచిన దాఖలాలు లేవు. రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొని జనాలను తరలించకపోతే ప్రధానిని విశాఖకు ఆహ్వానించి నందుకు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పశ్చాత్తాపపడవలసిన పరిస్థితి ఎదురయ్యేది. అమిత్‌షా సభకు కూడా అధిక సంఖ్యలో జనం రాకపోవడానికి కారణం జనసేన సభ్యులను ఆహ్వానించకపోవడమే అని ఒక విమర్శ ఉంది.

(మొదటి పేజీ తరువాయిలు)

మీరు సేవలు చేయండి- నేను కూడా కలిసి పనిచేస్తా

ఐదుగురికి మాత్రమే పోలియో సోకిందని, భారతదేశంలో సంపూర్ణంగా పోలియో నివారించబడిందని ఇందుకు కారణం రొటేరియన్లు మాత్రమేనని ఆయన అభినందించారు. రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం సాయంత్రం మంత్రిన్ హోటల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి జీవీఎల్ ముఖ్య అతిథిగా విచ్చేసి రోటరీ సేవలు మత్స్యకార కుటుంబాలకు విద్యాపరమైన అభివృద్ధికి దోహదపడాలని కోరారు. రాష్ట్రంలో మత్స్యకారులు వృద్ధిపై మక్కువతో విద్యకు దూరంగా ఉన్నారని, నిరక్షరాస్యుల గణాంకాలలో వారి సంఖ్యే అధికంగా ఉందని, మత్స్యకారులందరినీ అక్షరాస్యులను చేసే బాధ్యతను రోటరీ స్వీకరిస్తే తాను వారితో కలిసి పూర్తిగా పనిచేస్తానని జీవీఎల్ హామీ ఇచ్చారు.

రోటరీ గ్రేటర్ విశాఖ పూర్వ అధ్యక్షులు జీకే మూర్తి మాట్లాడుతూ గత సంవత్సరం తాము నిర్వహించిన సేవలను గురించి వివరించారు. వివిధ రంగాలలో కొంతమేరకు సంతృప్తికరమైన సేవలు అందించామని, నూతన కార్యవర్గం మరింత విస్తృతమైన సేవలు చేసి అటు ప్రజలలోనూ, ఇటు రోటరీలోనూ పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొందరు దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను బహూకరించారు. అలాగే మరికొంతమంది పేదలకు ముఖ్య అతిథి జీవీఎల్ నరసింహారావు ద్వారా బియ్యం బస్తాలు అందించారు.

రోటరీ పూర్వపు గవర్నర్ కిషోర్‌కుమార్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి అధ్వర్యం వహించి మాట్లాడుతూ శతాధిక సంవత్సరాల సేవలో రోటరీ ప్రపంచవ్యాప్తంగా సాధించిన విజయాలను వివరించారు. రోటరీక్లబ్ అంటే సేవాతత్వపుల సమూహం అని, పీలైనంత సేవలు అందిస్తూ సమాజంలో అన్నివర్గాల ప్రజలను ప్రోత్సహిస్తూ రొటేరియన్లు ప్రజల అభిమానం పొందాలని ఆకాంక్షించారు. అసిస్టెంట్ గవర్నర్ బచ్చు బ్రహ్మానందం నూతనంగా చేరిన సభ్యులకు రోటరీ చిహ్నాలు అలంకరించి, రోటరీ అనే పవిత్రమైన సేవాసంస్థకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రోటరీ గ్రేటర్ విశాఖ నూతన అధ్యక్షులు పులపర్తి నాగరాజు మాట్లాడుతూ తనను ప్రెసిడెంట్‌గా ఎన్నుకొని తనపై నమ్మకం ఉంచిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సభ్యత్వాల పెంపుదల, ప్రత్యేకమైన సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, వయోజన విద్య వంటి పలు ప్రయోజన కార్యక్రమాలతో పాటు గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ప్రధాన ఎజెండాగా ఈ సంవత్సరం పనిచేస్తామని వివరించారు. తమ సేవల ద్వారా రోటరీ ఇంటర్నేషనల్ సంస్థతోబాటుగా తమ క్లబ్‌కు మరింత ఖ్యాతిని చేకూర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని, సభ్యులంతా సహకరించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి వర్మరాజు మాట్లాడుతూ రోటరీసభ్యులు స్వేచ్ఛగా ఎప్పటికప్పుడు తమతమ సలహాలను, అభిప్రాయాలను తెలియజేస్తూ కార్యవర్గానికి అండదండలు అందించాలని కోరారు.

సీనియర్ రొటేరియన్ చింతా నేతాజి ఆద్యంతం తనదైన శైలిలో సభను రక్తికట్టించారు. రొటేరియన్ సూరంపూడి వీరభద్రరావు ముఖ్య అతిథిని గురించి సభకు పరిచయం చేశారు. రొటేరియన్ కోటేశ్వరరావు వందన సమర్పణ చేస్తూ పూర్వపు కార్యవర్గం సేవలను కొనియాడారు.

జగనన్నపై చెబుదాం అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 289 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్, డిఆర్‌ఓ శ్రీనివాస మూర్తి, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉత్తరాదిలో భారీ వర్షాలకు 15 మంది మృతి

కీలక రహదారిని మూసివేయవలసి వచ్చింది.

రాష్ట్రంలో గత 48 గంటల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, రాబోయే కొద్ది రోజుల్లో మరింత ఎక్కువ కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో కార్లు నీటిలో కొట్టుకుపోతున్న దృశ్యాలు బయటకు వచ్చాయి.

హిమాచల్ ప్రదేశ్‌లో ఈ వారాంతంలో కనీసం 14 కొండచరియలు విరిగిపడినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.

రెండు రోజుల పాటు అన్ని స్కూళ్లను, కాలేజీలను మూసివేశారు.

రాజకీయాలపై జస్టిస్ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు!

లేకుండా పోయింది. సామాజిక మాధ్యమాల ద్వారా పక్కదోవ పట్టిస్తున్నారు. ప్రలోభ అంశాలకు ప్రాధాన్యత పెంచి ఓట్లు దండుకుంటున్నారు" అని జస్టిస్ రమణ విమర్శలు చేశారు.

ప్రజాస్వామ్యం పరాజయం పాలవుతోందని జస్టిస్ ఎన్వీ రమణ ఆందోళన వ్యక్తం చేశారు. యువత, మేధావులు రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లోకి నీతిమంతులు రాకపోతే.. నీతిలేని వారే రాజ్యమేలుతారన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేవరకు తెలుగువారు విశ్రమించకూడదని పిలుపునిచ్చారు.

పరిశుభ్రత తోనే ఆరోగ్యం

వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, ఎం.వి.పి. డబల్ రోడ్డులో పారిశుధ్యం నిర్వహణ సరిగా జరగడం లేదని, సమతా కాలేజ వద్ద డస్ట్ బిన్ నిండి దాని చుట్టూ చెత్త పేరుకుపోయిందని వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, చెత్తను వెంటనే తొలగించి ఆ ఫొటోలను వాట్సాప్ లో పంపించాలని ఆదేశించారు. ప్రతిరోజు చెత్త తరలించే వాహనాలు వస్తున్న ఇంత చెత్త ఎందుకు వస్తుందని ఆరా తీశారు. వ్యర్థాలు బయట వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, చెత్త అధికంగా పడే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని, రానున్న వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని కాలువలు శుభ్రం చేసి దోమల మందు పిచికారి చేయాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టడంతో పాటు ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ముగిసిన పట్టణ మేయర్ల సదస్సు

విజయవాడ, (పీఐబీ): ఈ నెల 7-8 తేదీల్లో, అహ్మదాబాద్ నగర అధ్యక్షత గాంధీనగర్‌లో జరిగిన రెండు రోజుల 'పట్టణ 20' మేయర్ల సదస్సు ముగిసింది. జి20 నేతలకు 'అధికారిక ప్రకటన' అప్పగింతతో ఈ కార్యక్రమం ముగిసింది. ప్రపంచంలోని 105 నగరాలు ఈ ప్రకటనకు ఆమోదం తెలిపాయి. ఇప్పటివరకు జరిగిన యూ20 సదస్సుల్లో, 'అధికారిక ప్రకటన'కు లభించిన అత్యధిక ఆమోదాల సంఖ్య ఇది. గత సదస్సులోని సంఖ్యతో పోలిస్తే, ఇది రెండింతలు కన్నా ఎక్కువ.

యూ20 నగరాలు ఉమ్మడిగా గుర్తించిన ఆరు ప్రాధాన్యతాంశాలపై కార్యాచరణ ఎజెండా రూపొందించారు. పర్యావరణ బాధ్యత గల విధానాలను ప్రోత్సహించడం, పర్యావరణ పునరుద్ధరణ రుణాల మంజూరు వేగవంతం చేయడం, స్థానిక సంస్కృతి %a% ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం, జల భద్రతకు భరోసా, డిజిటల్ పట్టణ భవిష్యత్తును ప్రోత్సహించడం, పట్టణ ప్రణాళిక %a% పాలన విధానాలను మళ్లీ రూపొందించడం వంటివి ఈ ప్రాధాన్యతాంశాల్లో ఉన్నాయి. జి20 నేపథ్యాంశమైన "వసుధైక కుటుంబం" లేదా "ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు" నేపథ్యాంశాన్ని బలపరిచేలా 'అధికారిక ప్రకటన' రూపొందించారు.

భారత గృహ నిర్మాణం & పట్టణ వ్యవహారాల మంత్రి హర్‌దీప్ సింగ్ పురి ఈ సందర్భంగా మాట్లాడారు. "సుస్థిరత, కలుపుగోలు అభివృద్ధి, వాతావరణ స్థితిస్థాపకతకు సంబంధించిన ప్రపంచ లక్ష్యాలను సాధించడంలో నగరాలు కేంద్రంగా ఉంటాయి" అని చెప్పారు. పట్టణ నియోజకవర్గం శక్తి, ప్రపంచ అభివృద్ధి సవాళ్లపై తన అభిప్రాయాలను కేంద్ర మంత్రి పంచుకున్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం నగరాలు దృష్టి సారించాల్సిన తొమ్మిది రంగాల గురించి వివరించారు:

1. స్థానిక పరిష్కారాలను బలోపేతం చేయడం 2. సంప్రదాయ పరిధిని మించి ప్రణాళికలు రూపొందించడం 3. ఆర్థికంగా స్వావలంబన దిశగా నగరాలను ప్రోత్సహించడం 4. అవిచ్ఛిన్న సంస్కృతిని ప్రోత్సహించడం 5. సమాచారం, సాంకేతికత శక్తిని వినియోగించుకోవడం 6. నియంత్రణ పరిధుల నుంచి బయటపడడం 7. ఫలితాలపై కాకుండా ప్రభావాలపై దృష్టి పెట్టడం 8. పట్టణ పరిపాలనలో పౌరులకు ప్రాధాన్యమివ్వడం 9. స్థానిక సంస్కృతి, ఆర్థిక వ్యవస్థను పెంచడం

పంచాంగం

మంగళవారం 11-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : బ. నవమి రా. 09.41
నక్షత్రం : అశ్విని రా. 11.18
వర్జ్యం : రా. 07.28 ల 08.58

ఈ-జిల్లా మేనేజర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టరు వారి కార్యాలయ పరిధిలో ఈ-జిల్లా మేనేజర్ నియామకానికి అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం కాంట్రాక్టు ప్రాతిపదికన జిల్లాకు ఈ- మేనేజర్ పోస్టును నెలకు Rs.22,500/- (ఇరువది రెండువేల ఐదువందలు) నిర్దిష్ట వేతనంతో పూర్తి తాత్కాలిక ప్రాతిపదికన మంజూరు చేసిందని, అర్హతల మేరకు అభ్యర్థిని తాత్కాలిక ప్రాతిపదికన ఎంపిక చేయటం జరుగుతుందని కలక్టర్ తెలిపారు.

అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 11వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి 26వ తేదీ సాయంత్రం 5.00 గం. లోపు (కార్యాలయ పని దినములలో మాత్రమే) జిల్లా కలెక్టరు వారి కార్యాలయంలో గల తపాలా విభాగం ప్రత్యేక కౌంటర్ నందు స్వయముగా దరఖాస్తులు సమర్పించి తగిన రసీదు పొందాలని స్త్రీ లేదా రిజిస్టరు పోస్ట్ ద్వారా ధరఖాస్తులు సమర్పించాలని కోరారు. తుది గడువు తరువాత కార్యాలయమునకు పోస్ట్ ద్వారా గాని లేదా స్వయముగా గాని అందిన దరఖాస్తులు పరిగణించబడవని ఆ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరములకు అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారక వెబ్ సైట్ https://allurisitharamaraju.ap.gov.inను సందర్శించాలన్నారు. .

విశాఖ సేవాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశములు యందలి నాడులను దృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్
మంగళవారం 11-07-2023

విచ్చలవిడిగా ప్రజల ప్రవర్తన

సిగరెట్ ప్రకటనలో ఈ నగరానికి ఏమైంది ? అని ప్రశ్నించినట్లుగానే విశాఖనగరంలో ప్రజల ప్రవర్తన విచ్చలవిడిగా మారుతోంది. చట్టంపట్ల చాలామందికి ఎటువంటి గౌరవము మరియు భయము లేవు. తప్పులు చేయడం, ఇబ్బంది ఎదురైతే ఎవరో ఒకరిని ఆశ్రయించడం, ఏదోరకంగా బయటపడడం అలవాటు చేసుకుంటున్నారు.

బడ్జీలు, సేఫ్‌మెంట్లను ఆక్రమించుకుని దుకాణాలు విస్తరింపజేసుకుంటున్నవారు, ఎక్కడబడితే అక్కడ తోపుడుబళ్లు, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందిన విశాఖ మహానగరంలో ఇంకా సోమవారం, మంగళవారం సంతల సంస్కృతి పోలేదు. రోడ్లపై మధ్యాహ్నం నుండి ఆయా వారాల్లో లెక్కకు మిక్కిలిగా దుకాణాలు వెలుస్తున్నాయి. ఆ సమయాల్లో వాహనా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఎదురవుతున్నా అక్కడ పోలీస్ నియంత్రణ కానరాదు. ఇక గిడ్డలను, ప్రభుత్వజాగాలను ఆక్రమించి అంతస్థులపై అంతస్థులు నిర్మిస్తూ ఎవరో ఒకరిని అడ్డం పెట్టుకొని ఆయా స్థలాలను సొంతంచేసుకున్న వారిసంఖ్య వేలల్లో ఉంది. అధికారబలంతో పార్కులను, పాఠశాల స్థలాలను ఆఖరికి కృష్ణాకళాశాల మైదానంలో కొంతస్థలాన్ని కూడా ఆక్రమించేశారు. వెంకోజిపాలెంలోని జ్ఞానానంద ఆశ్రమస్థలాన్ని సుమారు వందమందికి పైగా ఆక్రమించి కొండపైన ఇళ్లు నిర్మించారు. కొండక్రింద దుకాణాలు కూడా నిర్మించారు. ఒక ప్రజాప్రతినిధి ఈ ఆశ్రమస్థలంలో కొంత, ఆనుకొని ఉన్న శ్మశానంలో కొంత స్థలం ఆక్రమించి బిల్డర్స్ పేరుతో అపార్ట్‌మెంట్లు నిర్మించి అమ్మేశారు. జ్ఞానానంద ఆశ్రమంలో స్థలం కబ్జా చేద్దామనే ఆలోచన వచ్చినప్పుడల్లా ఆయనపై ఒక లైంగిక దాడిని సృష్టిస్తారు. పోలీసులు కూడా చట్టం ప్రకారం ఆయనను జైలుకుపంపిస్తారు. ఈలోగా ఆ స్థలంలో ఆక్రమణ జరిగిపోతుంది. తరువాత ఆ కేసు కూడా వీగిపోతుంది. ఇలాంటి దుష్ట సంస్కృతి నగరంలో రోజురోజుకు పెరిగిపోతోంది.

ఆటోడ్రైవర్లను ట్రాఫిక్ పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. గతంలో పోలీసును చూస్తే ఆటోడ్రైవర్లు గడగడలాడేవారు. ఇప్పుడు కనీసం ఆటోడ్రైవర్ వద్ద లైసెన్స్‌ను పరిశీలించే ధైర్యం కూడా పోలీసులలో లేదు. ఆటోడ్రైవర్లు ఇష్టానుసారం ప్రవర్తిస్తుండడమే కాకుండా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గిస్తున్నారు. వీరిని ప్రశ్నించడం గాని, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించడం గాని ఎవరివల్లా కావడం లేదు. నిర్భయంగా ఫిర్యాదు చేసుకోమని వారు ఎదురుసమాధానం చెబుతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి రామాటాకీస్ వెళ్లే మార్గంలో ప్రయాణీకుల కోసం ఆటోలు నిలిపి ఉంచుతారు. సిగ్నల్ పడిన వెంటనే జగదాంబ వైపు నుండి వచ్చిన ట్రాఫిక్ రామాటాకీస్ రోడ్డులో ప్రవేశించడానికి ఈ ఆటోలు అవరోధంగా ఉంటాయి. ఒక కానిస్టేబుల్ అక్కడ ఉన్నప్పటికీ ఆటోడ్రైవర్లు కొంచెం కూడా చలించరు. హెచ్‌బీకోలనీ జంక్షన్‌లో కూడా ఇదే పరిస్థితి. మద్దిలపాలెం ఆటోమోటివ్ ఎదురుగా పిఠాపురం కాలనీలోకి వెళ్లే వంతెనపై నిరంతరం అరడజనుకు పైగా ఆటోలు, ఒక సప్లై కంపెనీ వాహనం నిలిపిఉంచుతారు. ఇదే రోడ్డులో ఒక కారు మెకానిక్, ఒక బైక్ మెకానిక్ తమతమ వ్యాపారం నిర్వహించుకుంటూ ఉంటారు. రోడ్డును ఆనుకొని ఒక టీస్టాల్ ఉన్న కారణంగా టీ తాగడం కోసం మెయిన్‌రోడ్డుపై టర్నింగ్‌లో మూడు, నాలుగు ఆటోలు ఎప్పుడూ నిలిపి ఉంటాయి. పిఠాపురం కాలనీ నుండి మెయిన్‌రోడ్డుకు వెళ్లవలసిన వాహనాలు ఈ ఆటోల కారణంగా ఇబ్బందిపడడమే కాకుండా తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయినా వీరిని ఎవరూ కదిలించలేకపోతున్నారు.

నగరంలో లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేసే వారి సంఖ్య వేలల్లో ఉంది. వీరిలో ఫాస్ట్‌ఫుడ్ మరియు ఇతరత్రా ఆహార విక్రేతలు అధికసంఖ్యలో ఉండగా చిన్నచిన్న హోటళ్లకు, మాంసం విక్రయదారులకు ఎక్కడా లైసెన్స్‌లు లేవు. ఇక పానీయాలు, పాలు, పాలపదార్థాలు, పన్నీర్, మిఠాయిలు విక్రయించేవారు కూడా చాలామంది లైసెన్స్‌లు తీసుకోలేదు.

గోడౌన్లకు నగరంలో అంతేలేదు. ఎక్కడచూసినా ట్రాన్స్‌పోర్టు కంపెనీలు, హోలోసేలర్లు గోడౌన్లు నిర్వహిస్తున్నారు. వీరు ఎవ్వరూ జీవీఎంసీ నుండి వర్తక లైసెన్స్, ఫైర్‌లైసెన్స్ తీసుకోవడం లేదు. ప్రమాదాలు సంభవించినప్పుడు మాత్రమే హడావుడి జరుగుతోంది.

ఆసరా నిధులు అన్ని మహిళా సంఘాల ఖాతాల్లో వెంటనే జమకావాలి

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్.ఆసరా కింద మహిళా సంఘాల సభ్యులకు విడుదల చేసిన నిధులు రెండు రోజుల్లోగా వారి ఖాతాల్లో జమ కావాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. జిల్లాలో కొన్ని సంఘాల సభ్యులకు నేటికీ నిధులు జమకాకపోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇప్పటికీ నిధులు జమకాని సంఘాలను గుర్తించి వాటికి నిధులు జమచేసే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మికి సూచించారు. వేపాడ మండలం వల్లంపూడిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ ప్రభుత్వ సంస్థలు, ఉద్యోగుల పనితీరుపై మంత్రి గ్రామసభలో సమీక్షించారు. మహిళా సంఘాల పనితీరుపై సమీక్ష సందర్భంగా ఆసరా నిధుల విడుదలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమకు ఆసరా డబ్బులు ఇంకా అందలేదని చెప్పడంతో డి.ఆర్.డి.ఏ. సిబ్బందిని మంత్రి ప్రశ్నించారు. దీనిపై మండల ఏ.పి.ఎం. మండలంలో 274 మహిళా సంఘాలకు ఇంకా ఆసరా నిధులు జమ కాలేదని తెలిపారు. ఆయా సంఘాల తీర్మానాలను బ్యాంకులకు పంపించామని వారం రోజుల్లో జమ అయ్యే అవకాశం వుందని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ సంఘాల బ్యాంకు ఖాతాలకు నిధులు జమ అయిన వెంటనే ఆయా సంఘాల సభ్యులందరికీ తగిన సమాచారం ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు.

గ్రామంలో మహిళాశిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖల ద్వారా గర్భిణీలకు అందుతున్న సేవలపై మంత్రి ఆరా తీశారు. ఎందరు గర్భిణీలు వున్నారు, వారికి ఈ రెండు శాఖలు అందిస్తున్న సేవలు, పౌష్టికాహారం తదితర అంశాలపై అంగన్‌వాడీ సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లను ప్రశ్నించారు. గ్రామంలో ఫించన్ల పంపిణీపైనా మంత్రి సమీక్షించారు. పంపిణీ కోసం ఎవరైనా వలంటీర్లకు డబ్బులు ఇస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఒక్క గ్రామంలోని వివిధ శాఖల ద్వారా ప్రజలకు వివిధ రకాల ప్రభుత్వ సేవలందించేందుకు 30 మంది వరకు సిబ్బంది పనిచేస్తున్నారని దీనిని జట్టి ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం ఎంతగా ప్రాధాన్యత ఇస్తుందో గుర్తించాలన్నారు. లంచాలు, మధ్యవర్తులు, దళారులకు తావులేని వ్యవస్థను ఏర్పరచడం ద్వారా దేశంలోనే ఒక ఆదర్శవంతమైన పరిపాలన వ్యవస్థకు ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. గ్రామాల్లోని రైతులంతా తప్పనిసరిగా ఇ-క్రాప్‌లో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని మంత్రి సూచించారు. ఇ-క్రాప్ నమోదుతో పంటనష్టపరిహారం నుంచి పండించిన పంట కొనుగోలు వరకు ఎన్నో ప్రయోజనాలు పొందే అవకాశం వుంటుందన్నారు.

జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు ముఖ్యమంత్రి జగన్ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందించిన కార్యక్రమాలను పోల్చి చూసుకోవాలన్నారు. జగనన్న సురక్షలో భాగంగా పలువురి ఫించన్ల మంజూరు సమస్యల పరిష్కారం కోసం చేసిన విజ్ఞప్తులపై మంత్రి బొత్స మండల అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎం.పి. ఎంవివి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డిసిసిబి ఛైర్మన్ వేపలవు చినరామునాయుడు, వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడు బాబు, ఎంపిపి డి.సత్యవంతుడు, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

సానుకూలమైన పరిష్కారం చేయాలి

విజయనగరం: వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులకు ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా సానుకూలంగా, సంతృప్తికర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది స్వయంగా అర్జీదారులతో మాట్లాడి పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ పేర్కొన్నారు. దీనివల్ల సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించలేనప్పటికీ కొంతకాల వ్యవధిలో ఆ సమస్య పరిష్కారం అవుతుందన్న నమ్మకం అర్జీదారులో ఏర్పడి అర్జీల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తంచేసే అవకాశం వుంటుందన్నారు. జగనన్నకు చెబుదాం ప్రజా వినతుల పరిష్కార కార్యక్రమంలో భాగంగా గత వారంలో అర్జీదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైన వినతులపై జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో అధికారులతో సమీక్షించారు. జగనన్నకు చెబుదాంలో వచ్చే వినతులపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయకుండా, తగిన చర్యలు పూర్తికాకుండా మూసివేయవద్దని స్పష్టంచేశారు.

విద్యుత్, సాంఘిక సంక్షేమ, గృహనిర్మాణం, ఏపిఎపిఎ, పంచాయతీరాజ్, పోలీసు, రిజిస్ట్రేషన్లు, డ్వామా, మహిళాశిశు సంక్షేమ కార్యాక, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించి అసంతృప్తి వ్యక్తమైన వినతులపై ఆయా శాఖల అధికారుల వివరణ అడిగారు.

జగనన్నకు చెబుదాంకు 313 వినతులు:

కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజల నుంచి 313 వినతులు అందాయి. ఎప్పటిలాగే రెవిన్యూ శాఖకు సంబంధించిన సమస్యలపై అత్యధికంగా 191 వినతులు అందాయి. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 10, హౌసింగ్ 14, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 80, మునిసిపల్ 03, వైద్య ఆరోగ్యశాఖ 03, డిఆర్‌డిఏకు సంబంధించి 13 , మిగిలినవి ఇతర శాఖల వినతులు అందాయి.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గజపతిరావు, ఆర్.డి.ఓ సూర్య కళ ఎస్.డి.సి.లు సూర్యనారాయణ, పద్మలత తదితరులు వినతుల స్వీకరణలో పాల్గొన్నారు.

జాబ్ మేళా తో నిరుద్యోగులకుపక్కటి అవకాశం :

ఈ నెల 14 న గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెంటాడ రోడ్ నందు ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జే.సి మయూర్ అశోక్ తెలిపారు. 16 ప్రముఖ కంపెనీలలో సుమారు 1000 పోస్టులను టెన్త్ నుండి పి.జి వరకు క్వాలిఫికేషన్ తో నెలకు 50 వేల వరకు వేతనాన్ని అందించే ఉద్యోగాలకు ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా లలో పని చేయవలసి ఉంటుందని , %ఎజ్ఞ.ఇ/43ఎజ్ఞఎఎ శ్రీఙఆన% ద్వారా రిజిస్టర్ కావాలని , వివరాలకు 99888 53335 , 9000102013 నెంబర్లకు కాంటాక్ట్ చేయాలని తెలిపారు.

ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపాలి

విజయనగరం: జగనన్నకు చెబుదాం వేదిక ద్వారా ప్రజల నుంచి వచ్చే వినతులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని ప్రత్యేక అధికారులను, తహశీల్దార్లు, ఎంపీడీవోలను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. జగనన్న సురక్ష సర్వేను శతశాతం పక్కాగా నిర్వహించాలని తప్పిదాలు జరగకుండా జాగురూకత వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో జేసీ సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

సురక్షలో భాగంగా చేపట్టే సర్వేలో ఎలాంటి లోపాలు జరగకుండా పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. వాలంటీర్లు తప్పకుండా ప్రతి ఇంటికీ వెళ్లాలని వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. వాలంటీర్లు చేపట్టే సర్వేపై తహశీల్దారు, ఎంపీడీవోల పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. నమోదవుతున్న టౌన్లకు, అందిస్తున్న సేవలకు తారతమ్యం లేకుండా చూసుకోవాలని చెప్పారు. క్యాంపు నిర్వహణకు సంబంధించి తహశీల్దార్లు, ఎంపీడీవోల వద్ద పూర్తి సమాచారం ఉండాలని కింది స్థాయి సిబ్బంది అందరికీ సరైన విధంగా మార్గదర్శకం చేయాలని సూచించారు.

జగనన్నకు చెబుదాం వేదిక ద్వారా ప్రజల నుంచి వస్తున్న వినతులకు సకాలంలో సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని, ఫిర్యాదుదారు అభిప్రాయాన్ని తప్పక నమోదు చేయాలని సూచించారు. సంబంధిత ఫిర్యాదుదారు శతశాతం సంతృప్తి చెందేలా సేవలందించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో సరిగ్గా పరిష్కారం చూపకపోవటం వల్ల ప్రజలు నేరుగా జిల్లా స్థాయిలో జరిగే స్పందనకు వస్తున్నారని ఈ పరిస్థితి మారాలని పేర్కొన్నారు. ప్రజా వినతులపై మనసు పెట్టి సరైన పరిష్కారం చూపాలని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి కాంతారావు పర్యటన

విజయనగరం, జులై 19:: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు శ్రీ బి కాంతారావు విజయనగరం పట్టణం లో సోమవారం పలు హోటళ్ల పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా బొబ్బాది పేట ఎం.డి.యూ వాహనానికి మెమో జారీ చేసారు. బాలాజి నగర్ ఎం.డి.యూ వాహనం లో గోదుమ పిండి 100కేజీలు, 300కేజీలు రైస్ తక్కువ రావడం తో కేసు నమోదు చేసారు.

కొత్త మర్రిపేట రేషన్ డిపో పరిశీలించి డిపో బయట స్టాక్ వివరాలు పెట్టవలసిందిగా ఆదేశించారు.

మధ్యాహ్న భోజన పథకం అమలు తీరులో భాగంగా సంస్కృత కళాశాల విద్యార్థులతో కలిసి ఆహార నాణ్యతను పరిశీలించడం జరిగింది. సాయంత్రం విజయనగరం 2 వద్ద గల ఏ.ఎల్.ఎస్ పాయింట్ నీ తనిఖీ చేసి దాన్ని సేకరణ, వాటి బరువు నాణ్యత పరిశీలించి కార్మికులతో మాట్లాడి కూలీల జీతాలు, బిల్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

స్వచ్ఛ పక్వాడ ప్రచార రథాలను ప్రారంభించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ తో పాటు హెచ్చీసీఎల్ ఎంతో కృషి చేస్తుందన్నారు. సోమవారం ఆయన మల్కాపురంలోని హెచ్చీసీఎల్ రిఫైనరీ లో హెచ్చీసీఎల్ సంస్థ ఏర్పాటు చేసిన స్వచ్ఛత పక్వాడ ప్రచార రథాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో హెచ్చీసీఎల్ సంస్థ 2014 నుండి సహకారం అందిస్తుందని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ కొరకు హెచ్చీసీఎల్ సంస్థ జివిఎంసి పరిధిలోని 8 జోన్లలో స్వచ్ఛ సర్వేక్షన్ ప్రసారం కొరకు 8 ఆటోలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ ఆటోలతో స్వచ్ఛ సర్వేక్షణపై జులై 15వ తేదీ వరకు ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. 8 జోన్లలో "కళాజాత" ద్వారా వీధి నాటకాలతో ప్రచారం చేయడం జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఇవే కాకుండా రేడియో ఎఫ్‌ఎం ల ద్వారా ప్రసారం చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమం లో పాలుపంచుకొని జివిఎంసికి సహకరిస్తున్న హెచ్చీసీఎల్ రిఫైనరీ సంస్థ జనరల్ మేనేజర్ ను వారి యాజమాన్యాన్ని కమిషనర్ అభినందించారు.

అపోలో లో అరుదైన శస్త్ర చికిత్స

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం, వేపగుంట కి చెందిన 75 ఏళ్ల వృద్ధుడు మధుమేహం, హైపర్ టెన్షన్ CAD మరియు పోస్ట్ యాంజియోప్లాస్టీతో తీవ్రమైన శ్వాసలోపం మరియు అయోర్టిక్ వాల్వ్ స్టెనోసిస్ పల్మనరీ ఎడెమాతో బాధపడుతు రామ్ నగర్ అపోలో హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు.

ఈ పేషెంట్ ను నార్మల్ కండిషన్ కి తీసుకువచ్చిన తరువాత పేషెంట్ బంధువులతో చర్చించి TAVR ప్రక్రియ సరియైనది అని అపోలో డాక్టర్ల బృందం నిర్ధారించడం జరిగింది.

CT స్కాన్ పరీక్షలో భారీగా కాల్సిఫైడ్ బృహద్ధమని కవాటం మరియు సైనసెస్ అఫ్ వాల్సల్వ లను చూపించింది. రెండు వైపులా ఉన్న బాహ్య ఇలియాక్ నాళాలు తక్కువ పరిమాణంలో కుచించుకున్నాయి. ఈ సందర్భంలో సవాలు ఏమిటి అంటే బాహ్య ఇలియాక్ నాళాలు: అవి పరిమాణంలో చిన్నవిగా ఉన్నందున, ఇది మొదట పెరిఫెరల్ బెలూన్తో విస్తరించవచ్చడం జరిగింది. తర్వాత 16 fr సైథాన్ ప్రీత్ తో కుడి ఇలియాక్ నాళం పెద్దది చేయడం జరిగింది. 29 మిమీ మైవల్ (మెరిల్) బృహద్ధమని కవాటంని తెరవటం జరిగింది మరియు పూర్తిగా నార్మల్ కండిషన్ లోనికి తీసుకురావడం జరిగింది.

పేషెంట్ని 3వ రోజునే హాస్పిటల్ నుండి విజయవంతంగా డిశ్చార్జ్ చేయడం జరిగింది. కొత్త ప్రొసీజర్ అందుబాటులో ఉండడం వల్ల అతని జీవన నాణ్యత నాటకీయంగా మెరుగుపడింది మరియు ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపవచ్చు..

ఈ సర్జరీని నిర్వహించిన అపోలో కార్డియాలజీ టీమ్, డా.డి.కె. బారువా, డా.ఎస్.కె.పాణిగ్రాహి, డా.చక్రధర్ పెడాడ, డా.శశాంక్, మరియు డా.రవికాంత్లు కార్డియాక్ సర్జన్ డాక్టర్ బైదేప్ కుమార్ త్రివేది మరియు కార్డియాక్ అనస్థీషియా బృందం అపోలో హాస్పిటల్స్ ఈ ప్రక్రియను నిర్వహించింది.

కాలుష్య నియంత్రణకు సహకరించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖను కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలందరూ కృషి చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె విధి నిర్వహణలో భాగంగా కాలుష్య నియంత్రణకు తమ క్యాంపు కార్యాలయం నుండి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి ఏసీఎస్ఆర్టీసీ బస్సులో చేరుకొని డైల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలను ముగించుకొని ఆర్టీసీ బస్సులో తిరిగి తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని నగర పౌరులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, నగర ప్రజలు, వివిధ వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల యాజమాన్యం తదితరులు కాలుష్య నియంత్రణకు సహకరించి వారంలో ఒక్క రోజు ప్రజారవాణాను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు ప్రతి సోమవారం తనతో పాటు జివిఎంసి ఉద్యోగులు తమ వాహనాలను వదిలి ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు.

మునగాకు ఆరోగ్యానికే కాదు మీ జుట్టు పెరుగుదలకు కూడా....

దేశంలోని ఉష్ణమండల మరియు ఉప-ఉష్ణమండల ప్రాంతాలలో కనిపిస్తుంది. మొరింగ అంటే ఏమిటి?మనలో చాలా మందికి మొరింగ అంటే ఏమిటో తెలియదు.

అవును, మన భారతదేశంలోని అనేక పట్టణాలలో ఎక్కడ చూసినా దొరికే మునగాకు విదేశాల్లో మొరింగగా ప్రసిద్ధి చెందింది. మునగ చెట్టు మొక్క యొక్క వివిధ భాగాలు ప్రోటీన్, విటమిన్లు, బీటా-కెరోటిన్, అమైనో-యాసిడ్లు మరియు వివిధ ఫినోలిక్‌లకు మంచి మూలాలు.

..యాంటీబ్యాక్టీరియల్‌గా పనిచేస్తుంది

పసుపులో పేటరీగోస్పెర్మిన్ ఉంటుంది, ఇది చుండ్రు, దురద స్కాల్ప్, సోరియాసిస్, ఎగ్జిమా మరియు బ్యాక్టీరియల్ బొబ్బలను యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్‌గా నివారించడంలో సహాయపడుతుంది.

జుట్టు కణాల అభివృద్ధి

మునగాకులో అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి, ఇది సెల్ బ్లాక్‌లను నిర్మిస్తుంది, కాబట్టి ఇది జుట్టును పునరుజ్జీవింపజేయడంలో, అలోపేసియాను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది నిద్రాణమైన హెయిర్ ఫోలికల్స్‌ని యాక్టివేట్ చేస్తుంది మరియు తద్వారా బట్టతల ప్రాంతాల్లో జుట్టు పెరుగుదలను పెంచుతుంది.

ఇది బయోటిన్ యొక్క గొప్ప మూలం. బయోటిన్ ఎ ఉత్పత్తిని పెంచుతుంది. తద్వారా తలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. ఇది జుట్టు యొక్క టెలోజెన్ దశను ఆలస్యం చేయడం ద్వారా జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు కణాల దీర్ఘాయువును పెంచుతుంది.

జుట్టు పెరుగుదలను పెంచుతుంది

మునగాకులో ఒమేగా 3 యొక్క గొప్ప మూలం. ఇది జుట్టు పెరుగుదలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జుట్టుకు దీన్ని ప్యాక్ చేసుకున్నప్పుడు, అందులోని ఒమేగా-3 ఎక్కువగా పూత పూయబడి ఉంటుంది. ఇది హెయిర్ షాఫ్ట్ యొక్క కార్టెక్స్‌లోని రంధ్రాలను మూసివేస్తుంది. తద్వారా జుట్టు పోషణను నిలుపుకోవడంలో సహాయపడుతుంది మరియు లేమను పెంచడంలో సహాయపడుతుంది.

ఇవన్నీ జుట్టు పెరుగుదలకు చాలా అవసరం

మునగాకులో జింక్, విటమిన్ ఎ మరియు ఐరన్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలకు చాలా అవసరం. జింక్ స్కాల్ప్‌లోని ఆయిల్ గ్రంథులను ఆరోగ్యంగా మరియు పోషణతో ఉంచుతుంది. ఇది ప్రధానంగా స్కాల్ప్ వాతావరణాన్ని నిర్వహిస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు అనుకూలంగా ఉండేలా చేస్తుంది. మోరింగా సోప్ వాడటం వల్ల పద్ధతి దాని ప్రయోజనాలను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

..జుట్టుకు మునగాకును ఎలా అప్లై చేయాలి?

..కొబ్బరి నూనె, జోజోబా నూనె లేదా ఆముదం కలిపి మునగాకు పొడి మిక్స్ చేసి అప్లై చేయవచ్చు. అరగంట తర్వాత తలస్నానం చేసుకోవాలి.

మునగాకును హెయిర్ ప్యాక్ లా కూడా అప్లై చేసుకోవచ్చు. మునగాకు పొడిని పెరుగు, రోజ్ వాటర్ మరియు వైస్ వాటర్ వంటి ద్రావకంతో కలపాలి. తలకు పట్టించి అరగంట తర్వాత స్నానం చేయాలి.

..తాజా ఆకులను నీటిలో కాసేపు మరిగించాలి. వేడిని ఆపివేసి, నీటిని చల్లబరచండి. షాంపూ చేసిన తర్వాత, ఈ నీటిని మీ తలపై పోయాలి. కొన్ని నిమిషాలు మసాజ్ చేయండి. తర్వాత 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇప్పుడు మీ జుట్టును సాధారణ నీటితో కడగాలి.

.. కొబ్బరి నూనెతో మునగాకుల పొడిని కలపండి.

ఈ నూనెను వేడి చేసి మీ జుట్టుకు పట్టించండి. కొన్ని నిమిషాలు మసాజ్ చేయండి. ఈ నూనెను రాత్రంతా మీ జుట్టుకు రాయండి. మరుసటి రోజు షాంపూ. జుట్టు రాలడాన్ని తగ్గించడంలో ఈ ఆయిల్ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.

..మునగాకును హెయిర్ టోనర్ గా ఉపయోగించవచ్చు. అయితే, ఈ ఆకును నీటిలో మరిగించి, స్ప్రేగా ఉపయోగించడం వల్ల సమాన ప్రయోజనాలు ఉంటాయి.

..దీన్ని జ్యూస్ లేదా రసం రూపంలో తీసుకోవడం కూడా చాలా మేలు చేస్తుంది.

జుట్టు మరియు చర్మ సంరక్షణ కోసం ప్రోటీన్లు మరియు విటమిన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం.

వర్షాకాలంలో ఈ వ్యాధి చాలా డేంజర్..!

వర్షాకాలం వస్తుందంటేనే ఎంతో అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. వానలు కురవడంవల్ల చల్లటి వాతావరణంతోపాటు ప్రమాదకరమైన వ్యాధులు కూడా వస్తాయి. ఈ సీజన్ లో అందుకే జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. తీసుకునే ఆహారం, తాగే నీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రధానంగా ఈ సీజన్ లో కామెర్ల వ్యాధి ఎక్కువగా ప్రబలుతుంది. ఈ వ్యాధి సోకిన వ్యక్తి కళ్లు పసుపు రంగులోకి మారతాయి. అలాగే మన శరీరంలో ఉండే అనేక తెల్లటి భాగాలు పసుపు రంగులోకి మారడమేకాదు.. బరువు కూడా తగ్గుతారు.

కామెర్ల వల్ల రక్తంలోకి బిలిరుబిన్ ఎక్కువగా విడుదలవుతుంది. ఇలాంటి వాతావరణంలో కొన్ని రకాల ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. అలక్ష్యం వహిస్తే మరణం సంభవిస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కామెర్లు సోకుండా ఉండేందుకు ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకుందాం.

మసాలా, నూనె, జిడ్డు ఆహారాలు : ఎవరికైనా కామెర్లు సోకిందంటే వెంటనే అతను వేయించిన ఆహార పదార్థాలను, జిడ్డుగా ఉండేవాటిని, స్పైసీ ఫుడ్ తీసుకోవడం మానేయాలి. డైట్ నుంచి వెంటనే ఈ తరహా ఆహారాలను తొలగించాలి. లేదంటే కాలేయం దెబ్బతింటుంది. తేలికపాటి పదార్థాలు, తిన్న వెంటనే జీర్ణమయ్యేవి తీసుకోవాలి. టీ, కాఫీలకు దూరంగా ఉండాలి. వీటిల్లో ఉండే కెఫిన్ కామెర్లు సోకినవారికి చాలా ప్రమాదకరం.

చక్కెరను తగ్గించాలి : కామెర్లు వెంటనే తగ్గాలి అంటే పంచదార వినియోగం మానేయాలి. రిఫైన్డ్ షుగర్‌లో ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల కాలేయం దెబ్బతినడంతోపాటు చెడు కొవ్వు పేరుకుపోతుంది. కామెర్లు సోకినవారు తీపి పదార్థాలను వెంటనే మానేయాలి.

అరటిపండ్లు : అరటిపండ్లు తీసుకోవడంవల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని జరగదని చాలామంది భావిస్తారు. కానీ కామెర్లు సోకితే అరటిపండు తినే అలవాటుంటే వెంటనే మానేయడం ఉత్తమం. దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉండి జీర్ణక్రియ ప్రక్రియ నెమ్మదిస్తుంది. శరీరంలో బిలిరుబిన్ స్థాయి వేగంగా పెరుగుతుంది.

పెరుగు బీపీని కంట్రోల్ చెయ్యటమే కాదు ఇంకేం చెయ్యగలదో తెలుసా!!

భారతీయ ఆహారంలో పెరుగు ఒక ముఖ్యమైన భాగం. భారతీయులు చాలావరకు తమ ఆహారంలో పెరుగును తీసుకుంటారు. ఒత్తిడిని తగ్గించి శక్తినిచ్చే ఆహారంగా పెరుగును చెప్పవచ్చు. ప్రస్తుత కాలంలో చాలా మంది యువత పెరుగును తీసుకోవటానికి ఇష్టపడటం లేదు. కానీ పెరుగులో ఉండే మహత్తు తెలిస్తే వారు కూడా రోజూ పెరుగును ఖచ్చితంగా తింటారు.

పెరుగులో ఉండే పోషకాలు మనకు ఆరోగ్యాన్ని ఇవ్వటమే కాకుండా అనేక ప్రయోజనాలను చేకూరుస్తాయి. పెరుగులో ప్రొటీన్, కాల్షియం, విటమిన్ బి 6, విటమిన్ బి12 వంటి అనేక పోషకాలు ఉంటాయి. పెరుగులో క్యాల్షియం ఎక్కువగా ఉండడం వల్ల అది దంతాలకు మరియు ఎముకలకు ఎంతో బాగా పనిచేస్తుంది. ఎముకలను పెరుగు బలోపేతం చేస్తుంది.

శరీరానికి అవసరమైన విటమిన్లు మరియు అనేక ఇతర పోషకాలు కూడా పెరుగులో పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజు ఒక న్నూను పెరుగు తింటే రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. పెరుగు తినడం వల్ల ఒత్తిడి తగ్గి మెదడు బాగా పని చేస్తుంది. పెరుగు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు అందాన్ని కూడా ఇస్తుంది. పెరుగు జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది.

పెరుగు అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది. పెరుగు శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. డీ హైడ్రేషన్ నుంచి కాపాడుతుంది.ప్రతిరోజు పెరుగు తినడం వల్ల అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి దూరంగా ఉండడానికి పెరుగు ఎంతగానో ఉపయోగపడుతుంది. హెయిర్ ఫాలికల్స్ నుంచి చర్మాన్ని మృదువుగా చేయడానికి పెరుగు పనికొస్తుంది.

ప్రతిరోజూ పెరుగును మధ్యాహ్నం పూట ఒక కప్పు తినడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుంది. పెరుగు తినడం వల్ల నిద్ర సమస్యలు తగ్గుతాయి. పెరుగు చర్మం యొక్క అందాన్ని కూడా పెంచడానికి పలు రకాలుగా పనిచేస్తుంది. జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో కూడా పెరుగు ఉపయోగపడుతుంది. కాబట్టి పెరుగు తినడం ఒక ఆరోగ్యకరమైన జీవితాన్ని ఇస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ పెరుగు తినాలి.

మైదాతో చేసిన సమోసా, పఫ్ వగైరాలు తింటున్నారా?

చాలామంది మైదాతో చేసిన ఆహార పదార్థాలను తింటారు. బయట స్నాక్స్ రూపంలో దొరికే వాటిలోనూ పఫ్ లు, నూడిల్స్, మంచూరియా, బ్రెడ్, బిస్కెట్, సమోసా ఇలా ఎందులో చూసినా మైదానే ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ రోజుల్లో మైదాపిండి లేకుండా మార్కెట్లో ఆహారపదార్థాలు దొరకడం కష్టమే. అయితే మైదాతో చేసిన పదార్థాలు రుచిగా ఉండటం వల్ల, మైదాతో అనారోగ్యం అన్న విషయాన్ని కూడా పట్టించుకోకుండా తింటున్నారు చాలామంది. అయితే మైదా ఎక్కువగా తింటే డేంజర్ అని హెచ్చరిస్తున్నారు వైద్యులు. మైదా వాడకం శృతి మించితే అనారోగ్యం కలుగుతుందని చెబుతున్నారు. మైదాని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో షుగర్ లెవెల్స్ విపరీతంగా పెరుగుతాయి. దీనివల్ల మధుమేహం బారిన పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

భద్రకాళి అలయంలో మోదీ పూజలు మైదా పిండితో తయారు చేసిన సమోసా, కచోరి వంటివి తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇక పిల్లలు పఫ్స్ వంటి మైదాతో తయారు చేసిన పదార్థాలను ఇష్టంగా తింటారు. కాబట్టి వారికి మైదాతో తయారు చేసిన పదార్థాలను తినడం వల్ల కలిగే అనర్థాలను అర్థమయ్యేలా చెప్పాలని సూచిస్తున్నార

ఇక ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు మైదా వినియోగాన్ని తగ్గించాలని, దానికి బదులుగా గోధుమలు, చిరుధాన్యాలతో వంటలు తయారు చేసుకుని తినవచ్చని చెబుతున్నారు. ఇక మైదాకు వీలైనంత దూరంగా ఉంటూ సమతుల ఆహారం తీసుకుంటే, ప్రతి రోజు ఒక గంట పాటు వ్యాయామం చేస్తే, అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రెగ్నెన్సీ సమయంలో వచ్చే ఇన్ఫెక్షన్లు

గర్భం అనేది స్త్రీకి అద్భుతమైన సమయం. గర్భిణీ స్త్రీ అంత జాగ్రత్తగా ఉండదు. తమస్సులాగా 9 నెలలు నిరీక్షించి జన్మనిచ్చి బిడ్డను కనడం ఓ ప్రత్యేక అనుభవం. మాతృత్వాన్ని అనుభవించిన తర్వాత స్త్రీ జన్మ సార్థకం అవుతుంది.

గర్భధారణ సమయంలో తల్లికి ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ సోకినట్లయితే, అది ఆమె పుట్టబోయే బిడ్డకు సంక్రమించే అవకాశం ఉంది. గర్భధారణ సమయంలో మాత్రమే కాకుండా, డెలివరీ తర్వాత కూడా, తల్లి వైరల్ ఇన్ఫెక్షన్ పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తల్లి బిడ్డకు ఇన్ఫెక్షన్ సోకకుండా జాగ్రత్త పడినప్పటికీ, బిడ్డ కొన్ని వైరల్ సంబంధిత సమస్యలతో బాధపడవచ్చు.

మనిషి ఎదుగుతున్న కొద్దీ సాధారణ ఇన్ఫెక్షన్లతో పోరాడే రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో గర్భిణులో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు గైన కాలజిస్టులు మరింత జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. ఇది గర్భధారణ సమయంలో ఇన్ఫెక్షన్ ద్వారా ఎదుర్కొనే సమస్యల సంఖ్యను తగ్గించవచ్చు.

చాలా ఇన్ఫెక్షన్లు తల్లి నుండి బిడ్డకు వ్యాపించవు. అయితే, ప్రసవ సమయంలో మాయ ద్వారా శిశువుకు కొన్ని ఇన్ఫెక్షన్లు సంక్రమించవచ్చు.

అలా అయితే, ఇది శిశువుపై తీవ్రమైన ప్రభావాలను చూపుతుంది మరియు అకాల ప్రసవానికి దారితీయవచ్చు.

గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేసే కొన్ని వైరల్ ఇన్ఫెక్షన్ల జాబితా ఇక్కడ ఉంది:

1. చికెన్ పాక్స్ లేదా మశూచి

చాలా మంది పిల్లలు చికెన్ పాక్స్ చూశారు. దీనినే మశూచి అని కూడా అంటారు. ఇది వరిసెల్లా-జోస్టర్ వైరస్ వల్ల వచ్చే ఇన్ఫెక్షన్. గర్భిణీ స్త్రీకి గర్భం దాల్చిన మొదటి త్రైమాసికంలో ఈ చికెన్ పాక్స్ సోకినట్లయితే, ఆ వైరస్ తల్లి మాయ నుండి బిడ్డకు చేరుతుంది. దీని వల్ల పిల్లలకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది. ఇది మెదడులోని సెరిబ్రల్ కార్టెక్స్, కంటితనం, హైడ్రోనెఫ్రోసిస్ అనే మూత్రపిండాల సమస్య, రెటీనాలో సమస్యలు వంటి పుట్టుకతో వచ్చే లోపాలకు దారి తీస్తుంది. ముఖ్యంగా ప్రసవ సమయంలో శిశువుకు చికెన్ పాక్స్ ఇన్ఫెక్షన్ సోకితే, అది శిశువు కేంద్ర నాడీ వ్యవస్థలో సమస్యలను కలిగిస్తుంది.

2. ఎంట్రోవైరస్ అంటువ్యాధులు

ఈ ఇన్ఫెక్షన్ హెపటైటిస్, పోలియోవైరస్, కాక్సాకీ వైరస్ నుండి వస్తుంది. హెపటైటిస్ వైరస్ ఇందులో చాలా సాధారణం.

ఈ వైరస్ చర్మం, ఊపిరితిత్తులు మరియు కేంద్ర నాడీ వ్యవస్థను సోకుతుంది. ఇది తల్లి మరియు పిండం ఇద్దరికీ ప్రాణాంతకం. హెపటైటిస్‌లో హెపటైటిస్ ఎ మరియు బి అనే రెండు వైరల్ ఇన్ఫెక్షన్లు ఉన్నాయి. ఈ అంటువ్యాధులు ప్రారంభ దశలో చికిత్స చేయకపోతే, అవి చాలా ప్రమాదకరమైన పరిణామాలను కలిగి ఉంటాయి.

3. హెపటైటిస్ ఎ ఇన్ఫెక్షన్

ఇది హెపటైటిస్ బి అంత ప్రాణాంతక వైరస్ కాదు. ఇది మలం ద్వారా వ్యాపించే వైరస్. గర్భధారణ సమయంలో హెపటైటిస్ %ూ% వైరల్ ఇన్ఫెక్షన్ యొక్క లక్షణాలు అలసట, కామెర్లు, ఆకలి లేకపోవటం, కడుపు నొప్పి, జ్వరం, అతిసారం మరియు వికారం.

అందువల్ల, ఈ లక్షణాలు ఉన్నట్లయితే, అది హెపటైటిస్ A వైరస్ అని అర్థం కాదు. ఎందుకంటే ఈ లక్షణాలు ఎక్కువగా వైరల్ వ్యాధులలో కనిపిస్తాయి. అలాగే, హెపటైటిస్ ఎ సోకిన కొంతమంది రోగులలో ఈ లక్షణాలు కనిపించవు. అందువల్ల, హెపటైటిస్ ఎ వైరస్‌ను గుర్తించడం కష్టం.

మరింత భరోసా కలిగించే విషయం ఏమిటంటే, ఈ ఇన్ఫెక్షన్ తల్లి మరియు బిడ్డపై ఎటువంటి దీర్ఘకాలిక దుష్ప్రభావాలను కలిగించదు. గర్భిణీ స్త్రీలకు హెపటైటిస్ ఎ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా, అదేవిధంగా రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా, ఈ వైరస్ నుండి సంక్రమణను నివారించవచ్చు.

4. హెపటైటిస్ బి ఒక వైరల్ ఇన్ఫెక్షన్

హెపటైటిస్ బి చాలా తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్. ఇది నేరుగా గర్భిణీ స్త్రీ కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. హెపటైటిస్ బి యొక్క లక్షణాలు హెపటైటిస్ ఎ మాదిరిగానే ఉంటాయి, అయితే సమస్య యొక్క తీవ్రత మరింత తీవ్రంగా ఉంటుంది.

ఈ ఇన్ఫెక్షన్ సోకిన వారికి వెంటనే చికిత్స అందించాలి. కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా గర్భిణీ స్త్రీలకు కాలేయ క్యాన్సర్, కాలేయ వైఫల్యం మరియు మరణం వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తుంది.

5. సైటోమెగాలో వైరస్

సైటోమెగలోవైరస్ లేదా CMW వల్ల కలిగే ఇన్ఫెక్షన్ సాధారణంగా హానికరం కాదు. ఈ వైరస్ సాధారణంగా నవజాత శిశువులకు మరియు చిన్న పిల్లలకు సోకుతుంది.

ప్రధానంగా నర్సరీలు మరియు డే కేర్ సెంటర్లలో పనిచేసే గర్భిణీ స్త్రీలు ఈ ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది. కాబట్టి వారు పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు మూత్ర విసర్జన చేసిన ప్రతిసారీ పరిశుభ్రత పాటించాలి. తరచుగా చేతులు కడుక్కోవాలి.

ఇది జనన రేటులో 0.5%-1.5% మందిని ప్రభావితం చేసే సాధారణ వైరస్. కొన్ని పరిశోధనల ప్రకారం, ఈ సైటోమెగలోవైరస్ దాదాపు 40 శాతం గర్భాలలో శిశువుకు వ్యాపిస్తుంది.

అనేక ఇతర రకాల వైరల్ ఇన్ఫెక్షన్లు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి. గర్భిణీ స్త్రీలు కొన్ని ఇన్ఫెక్షన్ల నుండి తమను తాము రక్షించుకోవడం కష్టమైనప్పటికీ, రోగనిరోధక శక్తిని పెంచడం మరియు మంచి పరిశుభ్రతను పాటించడం ద్వారా సంక్రమణ అవకాశాలను తగ్గించవచ్చు. పైన పేర్కొన్న లక్షణాలలో ఏవైనా మీకు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని చూడటం మంచిది.

మీ గోళ్లు పెరగకముందే విరిగిపోతున్నాయా? ఈ లోపం కావచ్చు..!



అందమైన గోర్లు అందంలో భాగం మాత్రమే కాదు. గోర్లు కూడా ఆరోగ్యం గురించి తెలియజేస్తాయి. చిన్న దెబ్బకే మీ గోళ్లు విరిగిపోతే.. మీ గోళ్లు పసుపు రంగులో ఉంటే.. మీ శరీరంలో పోషకాలు లోపించిన సంగతి తెలిసినదే. గోళ్లు పెరిగినప్పటికీ పదే పదే విరిగిపోతాయి. బలహీనమైన గోర్లు శరీరానికి పోషకాలు అవసరమని అర్థం. అయితే ఏదైనా పోషకాహార లోపం ఉంటే గోళ్ల సమస్యలు వస్తాయన్న విషయం మీకు తెలుసా?

ప్రొటీన్: ఆరోగ్యకరమైన, బలమైన గోర్లు నిర్మించడంలో ప్రొటీన్ సహాయపడుతుంది. గోళ్లు కెరాటిన్ అనే ప్రొటీన్‌తో తయారవుతాయి. శరీరంలో మాంసకృత్తులు లేనప్పుడు, గోర్లు బలహీనంగా, పెళుసుగా మారుతాయి. గోరు పెరుగుదల, బలానికి అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించడానికి ప్రొటీన్ అవసరం. అందుకే కోడి మాంసం, చేపలు, గుడ్లు, పాల ఉత్పత్తులను ఆహారంలో ఉంచుకోండి.

బయోటిన్: గోళ్లను బలోపేతం చేయడానికి, పెళుసుదనాన్ని నివారించడానికి బయోటిన్ అవసరం. మీరు గుడ్లు, బాదం, వాల్‌నట్‌లు, సాల్మన్, అవకాడోస్, చిలగడదుంపలు, కాలీఫ్లవర్ వంటి ఆహారాల నుంచి ఈ పోషకాలను పొందవచ్చు. ఈ పోషకం అందమైన జుట్టు ఏర్పడటానికి కూడా సహాయపడుతుంది.

ఐరన్: శరీరంలో ఐరన్ లోపం వల్ల గోళ్లు సులభంగా విరిగిపోతాయి. గోళ్లకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో, వాటి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇనుము ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీ ఆహారంలో లీన్ మాంసాలు, సీఫుడ్, బచ్చలికూర, కాయధాన్యాలు, గుమ్మడికాయ గింజలు, ఎండు ద్రాక్ష, సిట్రస్ పండ్లు, స్ట్రాబెర్రీలు, బెల్ పెప్పర్స్ మొదలైన ఐరన్-రిచ్ ఫుడ్స్‌ను చేర్చండి.

జింక్: ఇది గోర్లు పెరిగేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ లోపం గోళ్ల పెరుగుదల, విరిగిపోవడానికి దారితీస్తుంది. జింక్ లోపాన్ని నివారించడానికి చేపలు, మాంసం, చిక్కుళ్లు, గింజలు, విత్తనాలను ఆహారంలో చేర్చండి.

ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్: ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిలో గోరు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పోషకం గోళ్ల ఫ్లెక్సిబిలిటీని పెంచడంలో సహాయపడుతుంది. అలాగే గోళ్లు పొడిబారకుండా చేస్తుంది. మీ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ అవసరాలను తీర్చడానికి మీరు సముద్రపు ఆహారం, అవిసె గింజలు, చియా గింజలు, వాల్‌నట్‌లు మొదలైన వాటిని తినవచ్చు.

విటమిన్లు ఎ,సి,ఈ: విటమిన్లు ఏ,ఈ,సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు. ఇది ఆక్సీకరణ నష్టం నుంచి గోర్లు రక్షిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. విటమిన్- అనేది గోర్లు పెరిగేందుకు ఉపయోగపడుతుంది. దీని వల్ల కెరాటిన్ ఉత్పత్తికి సహాయ పడుతుంది. విటమిన్ సి కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడుతుంది. ఇది గోరు బలానికి అవసరం. విటమిన్ ఇ గోళ్లకు తేమను, పోషణను అందిస్తుంది. ఈ పోషకాలను పొందడానికి మీ ఆహారంలో క్యారెట్, బంగాళదుంపలు, సిట్రస్ పండ్లు, బెల్ పెప్పర్స్, బెర్రీలు, గింజలు, విత్తనాలను చేర్చండి.

విద్యార్థులకు విజ్ఞానం

- చివరి మొఘల్ చక్రవర్తి ఎవరు ? - బహదూర్ షా జాఫర్ II
- ఏ అవయవం పనిచేయకపోవడం వల్ల కామెర్లు వస్తాయి ? - లివర్
- NDA ఎక్కడ ఉంది ? - ఖడక్వాస్లా
- ఎన్ని సంవత్సరాల విరామం తర్వాత ఒలింపిక్ క్రీడలు జరుగుతాయి ? - 4 సంవత్సరాలు
- ఫ్యూజ్ వైర్ యొక్క ప్రవేశపెట్టిన స్థానం ఎక్కువగా లేదా తక్కువగా ఉండాలా ? - తక్కువ
- భారతదేశంలో అతిపెద్ద గురుద్వారా ? - అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్
- యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ (UNO) యొక్క ప్రధాన కార్యాలయం ఏ దేశంలో ఉంది ? - USA (న్యూయార్క్‌లో)
- నీటి అడుగున జలాంతర్గామి నుండి నీటి ఉపరితలంపై వస్తువులను పరిశీలించడానికి ఉపయోగించే పరికరం ? - పెరిస్కోప్
- G-15 యొక్క ఆర్థిక సమూహం ? - మూడవ ప్రపంచ దేశం
- పిల్లలలో పిట్యూటరీ గ్రంధి నుండి అధిక ప్రాంప ఏమిట ? - పెరిగిన ఎత్తు
- వ్యక్తిగతంగా రెండు నోబెల్ బహుమతులు గెలుచుకున్న ఏకైక వ్యక్తి ఎవరు ? - డా. లినస్ కార్ల్ పాలింగ్
- అర్జున అవార్డులు ఏ సంవత్సరంలో ప్రారంభమయ్యాయి ? - 1961
- భారతదేశం యొక్క ప్రామాణిక సమయ రేఖ ఏమిటి ? - 82.5 డిగ్రీల తూర్పు రేఖాంశ రేఖ అలహాబాద్ గుండా వెళుతుంది
- మెగసెసే అవార్డును అందుకున్న మొదటి భారతీయుడు ఎవరు ? - బినోవా భావే
- 'మోనాలిసా' ఎవరి ప్రసంచ ప్రసిద్ధ పెయింటింగ్ ? - లియోనార్డో-డా-విన్సీ
- స్వింగ్ ఏ రాష్ట్రానికి చెందిన జానపద నృత్య కళ ? - హర్యానా
- భారతదేశంలో ఎన్ని హైకోర్టులు ఉన్నాయి ? - 25
- స్టార్టప్ జినోమ్ యొక్క గ్లోబల్ స్టార్టప్ ఎకోసిస్టమ్ రిపోర్ట్ 2023లో ఎవరు మొదటి స్థానంలో నిలిచారు ? - సిలికాన్ వ్యాలీ
- పర్యావరణ జలాంతర్గామి 'టైటాన్' ఇటీవల చర్చలో ఉంది, ఏ దేశానికి సంబంధించినది ? -యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
- మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా-2023కి వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు ? - 26 జూన్

119 ఏళ్ల తర్వాత లైబ్రరీకి తిరిగి చేరుకున్న పుస్తకం



అమెరికాలోని మసాచుసెట్స్‌లో విచిత్రం చోటుచేసుకుంది. దాదాపు 119 ఏళ్ల క్రితం పబ్లిక్ లైబ్రరీ నుంచి ఓ మెంబర్ తీసుకెళ్లిన అరుదైన పుస్తకం తాజాగా రిటర్న్ వచ్చింది. లైబ్రరీ నుంచి తీసుకెళ్లిన గడువు ముగిసిన పుస్తకాన్ని తిరిగివ్వడంలో ఆలస్యమనేదే ఉండదనే క్యాప్షన్ తో సదరు పుస్తకం ఫొటోను మసాచుసెట్స్ లైబ్రరీ తన ఫేస్ బుక్ పేజీలో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ గా మారింది.

మసాచుసెట్స్ పబ్లిక్ లైబ్రరీ పోస్ట్ ప్రకారం.. విద్యుత్ రంగంలో అభివృద్ధిపై జేమ్స్ క్లర్క్ మాక్స్ వెల్ రాసిన పుస్తకాన్ని 1904లో ఓ మెంబర్ తీసుకెళ్లాడు. ఆ తర్వాత దానిని తిరిగివ్వడం మర్చిపోయాడు. అప్పటి నుంచి పుస్తకం పలువురి చేతులు మారి వెస్ట్ వర్జీనియాలోని ఓ ఛారిటీ సంస్థ నిర్వహించే బుక్ స్టాల్ లోకి చేరింది. ఉచితంగా పుస్తకాలను అందించే స్టాల్‌లో ఈ పుస్తకంలో మసాచుసెట్స్ లైబ్రరీ స్టాంప్ ను చూసిన రీడర్ ఒకరు దానిని పోస్ట్ ద్వారా పంపించాడు. దీంతో 119 ఏళ్ల తర్వాత పుస్తకం తిరిగి సొంతింటికి చేరుకుంది.

ఒబెరాయ్ హోటల్ నిర్మాణం కై భూమి పూజ చేసిన అవంతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ స్థాయిలో హోటల్ మేనేజ్మెంట్ నడుపుతున్న ప్రభుత్వ ఒప్పందంతో గుర్తింపు పొందిన ఒబెరాయ్ గ్రూపు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో గండికోట లో 350 కోట్లు రూ లతో 7స్టార్ విల్లాస్ నిర్మాణం కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరుగుతున్న తరుణంలో విశాఖ జిల్లా భీమిలి మండలం అన్నవరం పంచాయతీ లో నిర్మించబోయే విల్లాస్‌కి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావు చేతులు మీదుగా భూమి పూజ కార్యక్రమం చెసి శంకుస్థాపన చేయడం జరిగింది.

కార్యక్రమంలో బాగంగా స్థానిక శాసనసభ్యులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారి పిలుపు మేరకు ఆయన అభిమానులు అవంతి ఇంజనీరింగ్ కళాశాల నుంచి భారీ బైక్ ర్యాలి తో తమ ప్రాంతంలో హోటల్ నిర్మాణం చేపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి కి జై జగన్ నినాదాలతో ఆయన నిర్మయానికి సాధర స్వాగతం పలికారు.

ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన కడప లో జరుగుతున్న లైవ్ టెలీ కాస్ట్ ను అదికారులు వైసిపి శ్రేణులు ప్రజలు తీక్షించడం జరిగింది.

విశాఖ జిల్లా లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలి నియోజకవర్గం లో అన్నవరం పంచాయతీ లో ఒబెరాయ్ సంస్థ 7స్టార్ విల్లా నిర్మాణం చేపట్టడానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్ కి అవంతి భీమిలి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో నడవాలన్నది ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ళ కల,ఇదే ప్రాంతంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం,మే 3 న మదురవాడ ప్రాంత పరిధిలో ఇంటిగ్రేటెడ్ 65 డాటా సెంటర్ లు నిర్మాణం తో పాటు 2500 వేల కోట్లు పెట్టుబడులతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్న వివిద కంపెనీలతో 3 అతిపెద్ద ప్రాజెక్టులు ఇవ్వడం జరిగింది.విశాఖ జిల్లా అనినా విశాఖ ప్రజలు అనినా ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి గారి కి ఎంత ప్రేమ ఉందో దీనిని బట్టి అర్థం అవుతుందని ఈ ఐటి సెజ్ లు డాటా సెంటర్ లు హోటల్ నిర్మాణాలు వలన స్థానికంగా ఉండే నిరుద్యోగులకు ఉపాధి హామీ చేకూరి ఉద్యోగాలు దొరుకుతాయని అంతే కాక పర్యాటక పరంగా మరింత సుందరీకరణగా తయారై ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, ఉత్తరాంధ్ర అభివృద్ధి విషయంలో జగన్ గారు ఏపీ కలలైతో కన్నారో వాటిని రాబోయే కాలంలో పూర్తి చేయడం జరుగుతుందని,విశాఖ నుం పరిపాలనా రాజధానిగా చేయడంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని త్వరలో ముఖ్యమంత్రి జగన్ విశాఖ నుంచే పరిపాలన కొనసాగించడం జరుగుతుందని నేను యంయల్ఎ గా ఉన్న భీమిలి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కి బాటలు వేస్తున్న జగనన్న కు రుణపడి ఉంటానని అంచె అంచెలు నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావు - యంయల్సి వరుదు కళ్యాణి గారు - యువజన విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, ప్రభుత్వ అధికారులు - భీమిలి నియోజకవర్గం వార్డు కార్పొరేటర్‌లు వార్డు ప్రెసిడెంట్ లు వార్డు ఇంచార్జ్ లు - మూడు మండలాల యంపిపి లు - జెడ్పిటిసి లు - వైస్ యంపిపి లు - సర్పంచ్ లు - యంపిటిసి లు - పదివాలయం కన్వినర్ లు - గృహ సారథులు కార్యకర్తలు - ప్రజలు పాల్గొన్నారు.

కొమ్మూరిలో భూములు కోల్పోయిన దళితులకు ఇళ్ళు ఇవ్వాలి

ఆర్‌కెఎస్‌వి కుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కొమ్మూరి, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం గ్రామాల్లో భూములు కోల్పోయిన పేదలందరికీ ఇళ్ళు కేటాయించాలని జిల్లా కలక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ నాయకులు ఆరికెఎస్‌వి కుమార్, డి.అప్పలరాజులు మాట్లాడుతూ విశాఖపట్నం రూరల్ మండలం జివియంసి జోన్‌కి వార్డు పరిధిలో గల కొమ్మూరి, బక్కన్నపాలెం, రేవళ్ళపాలెం గ్రామాల్లోని పేద, దళిత రైతులకు 1978 సం?రంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం కుటుంబానికి ఎకరం చొప్పున 80 కుటుంబాలకు వ్యవసాయ భూములు కేటాయించినన్నారు.

ప్రభుత్వం రైతులకు తెలియకుండానే వారి వద్ద నుండి భూములను నవోదయ స్కూలు, వికలాంగుల ఐటిఐ, పట్టుపురుగుల పరిశ్రమ, పోలీస్ శిక్షణా కేంద్రం వంటి నిర్మాణాలకు తీసుకుంది. ఈ మధ్య కాలంలో జూనియర్ కాలేజ్ నిర్మాణం చేపట్టినప్పుడు ఆ గ్రామాల రైతులందరూ ఆ ప్రాంతానికి చేరుకొని తమ భూములకు ప్రత్యామ్నాయం చూపాలని ఆందోళన చేసారు. అప్పటి మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు గారు భూములకు ప్రత్యామ్నాయంగా హూడూడ్ సందర్భంగా ఇళ్ళు కొల్పోయిన వారికి "సినిమా ఇంద్రస్టీ"వారు నిర్మిస్తున్న ఇళ్ళల్లో వారికి ఇళ్ళు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు హామీ నెరవేరలేదు. బాధితులందరూ హైకోర్టు ఆశయించగా పీరి అందరికీ ఇళ్ళు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయినా కోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయలేదు. గత సంవత్సరం హౌసింగ్ పిడి ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలపగా వారంలో రోజుల్లో ఎంక్వరీ జరిపి ఇళ్ళు కేటాయిస్తామని హౌసింగ్ డిపార్ట్‌మెంట్ వారు హామీ ఇచ్చారు. ఏడాది గడిచిన ఇంతవరకు ఇళ్ళు కేటాయించలేదు. రెవెన్యూడిపార్ట్‌మెంట్ వారు ఆ గ్రామాల్లో పర్యటించి బాధితుల యొక్క లిస్ట్‌లను కూడా తయారు చేసారు. ఇంతవరకు ఇళ్ళు కేటాయించకపోవడంతో ఈ రోజు జిల్లా కలెక్టర్‌గార్కి స్పందనలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.

ఈ ధర్నా కార్యక్రమంలో సియ్యాద్రి పైడితల్లి, అప్పలరాజు, వెంకయమ్మ, బంగారమ్మ, నరసయమ్మ, దేవుడు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వెబ్ సిరీస్ లా వారాహి విజయయాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ ఏడాది మార్చి 3 4 తేదీలలో విశాఖలో జరిగిన పారిశ్రామిక పెట్టుబడుల సదస్సులో జరిగిన ఒప్పందాలపై ఈనెల 12వ తేదిన జరగనున్న క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. ఈ సదస్సులో 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక దిగ్గజాలు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ పెట్టుబడులను సాకారం చేసే దిశగా ప్రభుత్వ అడుగులు ముందుకు వేస్తాందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒబరాయ్ గ్రూపు గండికోట, తిరుపతి, భీమిలిలో ఫైవ్ స్టార్ ప్లస్ వన్ నిర్మాణం చేపట్టడానికి ముందుకుకు వచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో పర్యాటక రంగం మరింత విస్తరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతోపాటు భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అందుబాటులోకి వస్తే విశాఖపట్నం, విజయనగరం జిల్లాలు అసూహ్యమైన అభివృద్ధిని సాధిస్తాయని ఆయన చెప్పారు. గండికోటలో ఒబెరాయ్ హోటల్ రాకతో ఆ ప్రాంతం ముఖచిత్రం మారిపోతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చెందిన తిరుపతిలో కూడా ఒబెరాయ్ హోటల్ వస్తే ఆ ప్రాంతం అంతా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. కాగా అరకులో కూడా త్వరలోనే బరాయి గ్రూప్ కార్యకలాపాలను ప్రారంభించనుందని అమర్నాథ్ వెల్లడించారు. కాగా కడపలో డిక్సన్ కంపెనీ టీవీ స్క్రీన్ ల తయారీత్వరలోనే ప్రారంభించనుందని, త్వర్యా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఆయన తెలియజేశారు. పారిశ్రామిక సదస్సు తర్వాత తాము ఏ మేరకు ఒప్పందాల వస్తాయని చెప్పామో,వాటికి వాస్తవ రూపం కల్పించనున్నామని అమర్నాథ్ స్పష్టం చేశారు. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని అమర్నాథ్ తెలియజేశారు. విశాఖపట్నం-చెన్నై, చెన్నై- బెంగళూరు, బెంగళూరు- హైదరాబాద్ కారిడార్ల మధ్య పారిశ్రామిక అవసరాల కోసం 50 వేల ఎకరాల భూములు సిద్ధం చేశామని అని చెప్పారు

పునరావృతం కానున్న 2019ఎన్నికల ఫలితాలు

రాజకీయ అంశాలపై మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో 2019 ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని పవన్ కళ్యాణ్ తహ తహలాడుతున్నారని, చంద్రబాబు నాయుడుకు లేని కోరికలను తీర్చాలని పవన్ కళ్యాణ్ ఎందుకు ఆరాటపడుతున్నారో అర్థం కావటం లేదని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడుని ఎన్ని జాకీలు పెట్టి లేపిన లేవలేరని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు కలిసి పోటీ చేసినా ఫలితాలు వారికి అనుకూలంగా రావని తేల్చి చెప్పారు. వారాహి విజయ యాత్ర ఎందుకు చేస్తున్నారో పవన్ కళ్యాణ్ కే తెలియదని, ఆయాత్ర వెబ్ సిరీస్ మాదిరి ఉందని మంత్రి అమర్నాథ్ అభిప్రాయపడ్డారు." సినిమాలో పవన్ కళ్యాణ్ హీరో దాన్ని మేమందరం ఒప్పుకుంటాం..కానీ రాజకీయాల్లో ఆయన సైడ్ యాక్టర్ మాత్రమే అని మంత్రి అమర్నాథ్ సెటైర్లు వేశారు. పవన్ కళ్యాణ్ 175 స్థానాలకి ప్రతి ఎన్నికల్లోను పోటీ చేస్తూ వస్తే ఎప్పటికో అప్పటికి ఆయన కల నెరవేరుతుందని అమర్నాథ్ అన్నారు. సీఎం అయిపోవాలని రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ రోజుకో విధంగా మాట్లాడుతున్నారని, పొత్తుల గురించి అడిగితే మాట్లాడడానికి ఇష్టపడటం లేదని అమర్నాథ్ చెబుతూ, పవన్ కళ్యాణ్ తన పార్టీని టిడిపిలో విలీనం చేసేస్తే .. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఒకే దెబ్బకు రెండు పిట్టల్లా పీళ్లిద్దరూ రాలిపోతారని ఆయన అన్నారు. పవన్ కళ్యాణ్ కి, చంద్రబాబు నాయుడుకి రాజకీయాల్లో విశ్వస నీయత లేదని ఆయన విమర్శించారు. పథకాల గురించి చంద్రబాబు నాయుడు తన సొంత బుర్రతో ఆలోచిం చారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పథకాల నుంచి రెండు, కర్ణాటక ప్రభుత్వం నుంచి ఒకటి, గోవా ప్రభుత్వం నుంచి ఒక పథకాన్ని కాపీ కొట్టి మహానాడులో ప్రకటించారని, హామీలు నిలబెట్టుకునే చరిత్ర లేని చంద్రబాబు నాయుడు ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా ఏం ప్రయో జనం ఉందని ఆయన ప్రశ్నిం చారు. జనహితం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసే జగన్మోహన్ రెడ్డిప్రజల గుండెల్లో నిలిచారని అమర్నాథ్ చెప్పారు.

భారీగా తగ్గిన చికెన్ ధరలు చికెన్ ప్రియులకు పండుగే!

తెలుగు రాష్ట్రాల్లో కొండెక్కి కూర్చున్న కోడి ధరలు ఇప్పుడిప్పుడే తగ్గుతున్నాయి. నాన్ వెజ్ ప్రియులకు మొన్నటిదాకా పాకిచ్చిన చికెన్ ధరలు భారీగా పడిపోయాయి. ఎండాకాలం మొత్తం ఎండల వేడికి కోళ్లు మృత్యువాత పడడంతో, ఎండల దెబ్బకు కోడి పిల్లలు ఎదగకపోవడంతో మార్కెట్లో డిమాండ్ కు తగ్గ చికెన్ ఉత్పత్తి కాక ధరలు విపరీతంగా పెరిగాయి.

అయితే ఇప్పుడు మార్కెట్లో చికెన్ డిమాండ్ తగ్గడంతో పాటు, వర్షాలు పడడంతో కోళ్ల మరణాలు తగ్గి ఉత్పత్తి పెరగడంతో చికెన్ ధరలు నిదానంగా దిగివస్తున్నాయి. నిన్నా మొన్నటి దాకా కొండెక్కి కూర్చుని దిగి రమ్మంటే రానంటూ కొక్కరకో అన్న కోడి ధరలు ఇప్పుడిప్పుడే తగ్గటం ప్రధానంగా కనిపిస్తుంది. దీంతో చికెన్ ప్రియులు సంతోష పడుతున్నారు.

ఇక ప్రస్తుతం శ్రావణ మాసం కారడంతో చాలామంది ఉపవాసాలు ఉంటారు. అంతే కాదు చాలా మంది శ్రావణ మాసం అన్ని రోజులూ నాన్ వెజ్ ముట్టుకోరు. దీంతో చికెన్ కొనుగోళ్ళు బాగా తగ్గాయి. శ్రావణమాసం ఎఫెక్టుతో ప్రస్తుతం చికెన్ ధరలు అమాంతం పడిపోయాయి. దాదాపు రెండు నెలల పాటు 300 రూపాయల నుంచి 340 రూపాయల వరకూ కేజి చికెన్ ధరలు పలికాయి.

అయితే గత వారం రోజుల కాలంలో ఏకంగా వంద రూపాయల మేర చికెన్ ధరలు తగ్గాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో లైవ్ కోడి ధర 130 రూపాయలు కాగా, కిలో చికెన్ స్కిన్ తో 200రూపాయలు, స్కిన్ లెస్ చికెన్ 230రూపాయలుగా విక్రయిస్తున్నారు. అయితే ఈసారి అధిక శ్రావణమాసం రావడంతో మరో రెండు మూడు నెలలపాటు ఇవే ధరలు కొనసాగే అవకాశం ఉందని చికెన్ షాప్ ల యజమానులు చెబుతున్నారు.

ఇక ప్రస్తుతం తగ్గిన ధరలతో చికెన్ ప్రియులు పండుగ చేసుకోవచ్చు. ఇష్టమైన రకరకాల చికెన్ వంటలతో పాటు, చికెన్ పచ్చళ్ళు కూడా పెట్టుకొని ఆహా ఏమి రుచి అంటూ కడుపారా ఆరగించవచ్చు. మొన్నటివరకు బాధ పడినట్టు అహ నా పెళ్ళంట సినిమాలో కోడిని చేలాడగట్టుకొని చూస్తూ అన్నాన్ని తినాల్సిన అవసరం లేదు. భారీగా తగ్గిన ధరలతో చికెన్ ప్రియులు ఇష్టమైన చికెన్ ను ఇప్పుడు ఎంతైనా తెచ్చుకొని వండుకుని తినొచ్చు.

ప్రమాదం పసిగట్టి.. ప్రాణాలు నిలబెట్టిన సిగిల్లరాజు



ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ అగ్ని ప్రమాదంలో పలువురి ప్రాణాలు కాపాడాడు ఓ యువకుడు. ప్రమాదాన్ని ముందే పసిగట్టి రైలు రైను లాగి.. ప్రయాణికులను అప్రమత్తం చేశాడు. ఎంతో మంది ప్రాణాలను నిలిపాడు సిగిల్ల రాజు. పాతపట్నం సమీపంలోని చిన్న మల్లెపురానికి చెందిన రాజు ఐడీఏ బొల్లారం పుర పరిధి లక్ష్మీనగర్‌లో కుటుంబీకులతో పదేళ్లుగా అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఆ రోజు ఏం జరిగిందనే విషయాన్ని ఆయన వివరించారు.

ఒడిశాలోని పర్లాకిమిడికి అమ్మమ్మ వాళ్ల ఊరికి వెళ్లి తిరుగు ప్రయాణంలో పలాసలో రైలు ఎక్కాం. నేను, మా అమ్మ పార్వతి, చెల్లి పావని, పెద్దమ్మ బృందావతితో కలిసి ఎస్4 బోగీలో కూర్చున్నాం. ఉదయం 11 గంటల సమయంలో నేను పై బెర్తులో పడుకొని ఉండగా రబ్బరు కాలినట్లు వాసన వచ్చింది. పై నుంచి వేడి వస్తుంది. ఎందకు ఉండొచ్చని భావిస్తున్న సమయంలోనే వాసన మరింత ఎక్కువైంది. కిందికి దిగి కిటికీలోంచి చూడగా పొగ వస్తోంది. వెంటనే కేకలు వేశాను. చైన్ లాగినా రైలు పరిగెడుతూనే ఉంది. రెండోసారి గట్టిగా లాగితే రైలు ఆగింది. అప్పటికే ప్రయాణికులు హాహాకారాలు చేస్తున్నారు. అగ్నిమాపక కేంద్రానికి, 108కు సమాచారం ఇచ్చాను. మా కుటుంబ సభ్యులను కిందికి దించాను. ఎందుకంటే ప్రమాద కేంద్రం మా బెర్తు పద్దనే ఉంది. మా మూడు బ్యాగులు, సగదు, సామగ్రి దగ్ధమయ్యాయి. తోటి ప్రయాణికులు కిందకు దిగడానికి సహకరించాను. ఇదే సమయంలో పొగలు, మంటలు ఎక్కువయ్యాయి. పొగను ఎక్కువగా పీల్చడంతో నేను స్పృహతప్పి పడిపోయాను. అక్కడికి వచ్చిన వారు మమ్మల్ని భువనగిరి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం 4 గంటలకు స్పృహలోకి వచ్చాను. రాత్రి 11 గంటలకు ఐడీఏ బొల్లారంలోని ఇంటికి చేరుకున్నాను. ప్రమాదాన్ని ముందే గుర్తించి కేకలు వేయటం, రైలు చైన్ లాగటం, అది ఆగటం, హాహాకారాలు చేస్తూ ప్రయాణికులు కిందకు దిగటం కొన్ని నిముషాల వ్యవధిలో జరిగిపోయింది. ఐదారు నిమిషాలు ఆలస్యమైనా తీవ్ర నష్టం జరిగేది. పొగ ఎక్కువగా పీల్చడంతో చాలా నీరసంగా ఉంది. ఛాతిలో నొప్పి వస్తోంది. చికిత్స కోసం ఏ అధికారి పట్టించుకోవటం లేదు. ఆ రోజు ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకపోవటంతో ఊపిరి పీల్చుకున్నాను.

ఏపీలో పూరి గుడిసెకు రూ.3.32 లక్షల కరెంట్ బిల్లు

నాలుగంటే నాలుగు అడుగుల జాగాలో ఉన్న పూరిగుడిసె.. ఆ చిన్న గుడిసెకు విద్యుత్ శాఖ అధికారులు బిల్లు రూపంలో కరెంట్ షాక్ ఇచ్చారు. దాదాపు మూడున్నర లక్షల కరెంటు బిల్లు వేయడంతో ఆ గుడిసెలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ లబోదిబోమంటూ అధికారులను ఆశ్రయించాడు. ఆంధ్రప్రదేశ్ లోని ఎస్ రాయవరం మండలంలో చోటుచేసుకుంటే విచిత్రం.

అనకాపల్లి జిల్లాలోని ఎస్ రాయవరం పరిధిలోని గోకులపాడు దళిత కాలనీలో ఓ పూరి గుడిసెలో రాజుబాబు అనే వ్యక్తి కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే, ఈ నెల కరెంట్ బిల్లు ఏకంగా రూ.3,31,951 లు రావడంతో రాజుబాబు కుటుంబం షాక్ అయింది. ఇంత చిన్న పూరి గుడిసెకు అంత పెద్ద మొత్తంలో కరెంట్ బిల్లు రావడమేంటని అధికారులను ఆశ్రయించారు.

విద్యుత్ శాఖ అధికారులు రాజుబాబు బిల్లును పరిశీలించి సాంకేతిక తప్పిదం వల్ల ఈ పొరపాటు చోటుచేసుకుందని తేల్చారు. అనంతరం బిల్లును సరిచేసి ఈ నెల కరెంట్ బిల్లు రూ.155 వచ్చిందని రాజుబాబు కుటుంబానికి తెలిపారు. కాగా, ఎస్సీ రాయితీ ఉండడంతో రాజుబాబు బిల్లు చెల్లించాల్సిన అవసరంలేదని అధికారులు వివరించారు.

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు అన్నారు. అనకాపల్లి మండలంలో గల శంకరం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమానికి గొర్లి సూరిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కింద వస్తున్న 11 రకాల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు అలాగే కుల ధ్రువీకరణ పత్రాలను రాబడి ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేవీ నరసింహారావు, శంకరం సర్పంచ్ పసుపులేటి లక్ష్మీ రామకృష్ణ బట్టపూడి సర్పంచ్ గొంతిన సజాతి సత్య రావు, వైస్ సర్పంచ్ గుడాల తాతబాబు, దొడ్డి నాగేశ్వరరావు, ఎంపటిసి ముమ్మిన అప్పలనాయుడు ,పసుపులేటి సన్యాసిరావు, పాలిక శ్రీనివాసరావు ,తోట నాగేష్ ,తోట అర్జున్ రావు ఎన్. వాసు, లబ్ధిదారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మున్సిపాలిటీ బ్యాంక్‌లోని డ్రైనేజి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని నర్సీపట్నం మున్సిపల్ వైర్ పర్సన్ బోడపాటి సుబ్బులక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ అన్నారు. ఎన్నో ఏళ్ల నాటి ఈ డ్రైనేజి సమస్య పరిష్కరించేందుకు సాధ్య సాధ్యాలను పరిశీలించడానికి సోమవారం 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరితో కలిసి పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ కౌన్సిలర్ షేక్ రోజా పాల్గొన్నారు.

శరవేగంగా అంతర్జాతీయ ప్రమాణాలతో తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

తిరుపతి, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ ప్రమాణాలతో సుమారు రూ.280 కోట్ల (పెరిగిన అంచనా విలువ) రూపాయలతో నిర్మిస్తున్న తిరుపతి రైల్వే స్టేషన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మొదటగా రైల్వే స్టేషన్ కి దక్షిణ బాగాన ప్రారంభమైన నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. మొదటి ఫ్లాట్ ఫార్మ్ లో కూడా పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనుల పురోగతిని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 2వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ బుక్‌లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా, అవినీతి రహితంగా నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌లోకి నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని, ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైర్‌పర్సన్ బోడపాటి సుబ్బులక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు సిరసపల్లి నాని, పీరమాచినేని జగదీశ్వరి, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, కోఆప్షన్ మెంబర్ షేక్ రోజా, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజిరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్న సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 800 మందికి 11 అంశాలకు సంబంధించిన సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే అవసరం లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 అంశాలకు సంబంధించిన దృవ పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. అర్జీవో జయరాం మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైర్ పర్సన్ బోడపాటి సుబ్బులక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, యాదగిరి శేషు, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు 18000 వేతనం ఇవ్వాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం లంకెలపాలెంలో జరిగిన సమావేశంలోఅంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు సబ్బవరం ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి ఎం రమణి మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల జూలై 10,11 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసుల వద్ద తమ హక్కుల కోసం ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లాలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కి పిలుపు ఇచ్చారు.

ప్రభుత్వ పథకాలు అమ్మ ఒడి ఇతర పథకాలు అర్హులు కల్పించాలని

పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు 18000 వేలు అమలు చేయాలని, ఈఎస్ఐ పీఎఫ్ అమలు చేయాలని, రిటైర్మెంట్ గ్రాట్యుయేట్స్ కల్పించాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, అంగన్వాడి భవనాలు ఏర్పాటు చేయాలని, అంగన్వాడి మినీ ఉద్యోగులు టీచర్ లాగా సమాన వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయాలని అనకాపల్లి కలెక్టర్ ఆఫీస్ వద్ద తమ హక్కులు పరిష్కారం కోసం సిద్ధమవ్వాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు పిలుపునిస్తుందని రమణి తెలిపారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, బి దేవి అన్నాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ఫ్రెండ్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖ ఫైనాన్సర్ అండ్ బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ భవనంలో నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి . బివిఎన్ కే జోగి నాయుడు అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. నూతన చైర్మన్ గా పి ఎస్ అప్పారావు గౌరవ అధ్యక్షులుగా పెంటకోట నర్సింగరావు , అధ్యక్షులుగా బివిఎస్ఎన్ కే జోగి నాయుడు .ఉపాధ్యక్షులుగా భీమరశెట్టి శ్రీనివాసరావు ,కార్యదర్శిగా పెంటకోట ప్రభాకర్ రావు ,సహాయ కార్యదర్శిగా బుద్ధ . శివ ,కోశాధికారి బర్రికాన శ్రీను ఎన్నుకోబడ్డారు. గౌరవ సభ్యులుగా బొడ్డేడ అదినారాయణ, బుద్ధ రమణాజి ,భీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు, బుద్ధ రామకృష్ణ, కొణతాల సూరి జగ్గారావు, కొణతాల సూరప్పారావు,కర్రి ఆనంద్.. కొణతాల సూరప్పారావు కర్రి ఆనంద్.. కార్యవర్గ సభ్యులుగా పాలమరశెట్టి సత్యనారాయణ. కాంబ్రేగుల వెంకట జగ్గారావు, కర్రి మల్లేశ్వరరావు. పీలా రామకృష్ణ. విల్లూరి అప్పలనాయుడు, బుద్ధ రాజు, బుద్ధ లక్ష్మణరావు కొణతాల మహాలక్ష్మి నాయుడు. బొడ్డేడ రాజేష్, సూరిశెట్టి సత్తిబాబు .ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్ని కార్యక్రమం పూర్తి అయిన తర్వాత క్లబ్ సభ్యులు కొత్తగా ఏనుకోబడిన కార్యవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

25వ వార్డులో "జగనన్న సురక్ష"

హాజరైన జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి మూడవ జోన్ 25వ వార్డులో సోమవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. జివిఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఆ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజుతో పాటు జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ హాజరయ్యారు. వార్డులోని 1086134 నంబర్ సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించగా భారీ స్పందన లభించింది.

ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ పథకాలు అందాలనే ఉద్దేశంతో "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అందులో 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు, గృహసారధులు 25వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేసి సుమారు 1500 మందిని ఎంపిక చేయడం జరిగిందని, ప్రస్తుతం 1250 మందికి సర్టిఫికెట్లను నేడు పంపిణీ చేస్తున్నామని మిగిలినవి రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారులకు అందిస్తామన్నారు.

అనంతరం ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మాట్లాడుతూ నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలు ఎరిగి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంక్షేమ కార్యక్రమము నూరు శాతం అమలు చేశారని పేర్కొన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందనట్లయితే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే వాలంటీర్లు, గృహసారధులు ఇంటింటికీ వెళ్లి వివిధ పత్రాలకు సంబంధించి వివరాలు సేకరించి సర్టిఫికెట్లను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వై.విజయలక్ష్మి, డీపీవో చక్రవర్తి, డీటీ త్రినాథ్, ఆర్‌ఐ ఇబ్రహీం, ఏఈ శ్రీరామమూర్తి, ఏపీడీవో దుర్గాప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చాపా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాడి సత్యనారాయణ 65వ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ మాజీ డిప్యూటీ మేయర్ 65వ పుట్టినరోజు వేడుకలు తాటి చెట్ల పాలెం ఎన్ హెచ్ పైప్, పార్క్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న అన్నపూర్ణాదేవి ఆశ్రమంలో ఘనంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు చాపా బాలకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ తన 65వ జన్మదిన వేడుకలు శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి ఆశ్రమంలో జరుపుకోవటం ఎంతో అదృష్టవంతుడిని అన్నారు. గడచిన సంవత్సరం జన్మదిన వేడుకలలో ఓ నిరుపేద మహిళలకు తనతో సీమంతం జరిపించడం అదృష్టవంతుడిని అన్నారు. అదే విధంగా ఈసారి కూడా పేదరికంలో చనిపోయిన ఓ వ్యక్తి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు తన చేతుల మీదుగా ఇప్పించటంఅదృష్టవంతుడిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ మాట్లాడుతూ, నిరుపేదలను గుర్తించి వారికి సహాయం అందించడం ట్రస్టు ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు పట్నాయక్, నాగేశ్వరరావు, గుమ్మడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నూకంబిక ఆలయానికి భక్తుల తాకిడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ముడుపులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో ఉన్న కాటేజీలు భక్తులతో నిండిపోవడంతో ఆలయ పరిసర ప్రాంతాల్లోని తోటలలో వంటలు చేసుకుని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. భక్తులు తాకిడి కారణంగా నూకాంబిక ఆలయ ప్రాంతం వాహనాలతో రద్దీగా మారింది. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రజల చర్యలు తీసుకున్నారు.

బండారు సంఘీభావ యాత్ర జయప్రదం చేయండి... చిన్నా

పరవాడ, (విశాఖ సమాచారమ్): జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000. కి లో మీ పూర్తి చేసిన సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు .చిన మునిడివాడ జంక్షన్ ఆంజనేయ స్వామి గుడినుంచి పెందుర్తి జంక్షన్ వరకు మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో సంఘీబావ పాదయాత్ర చేయుచున్నారు కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని యాత్ర జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు వియ్యపు చిన్న కోరారు.

విఎంఆర్డిఏ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 17వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం విఎంఆర్డిఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా జగనన్న ప్రభుత్వంలో ఇస్తున్న సంక్షేమ పథకాలు అర్హత సాధించేందుకు అనేక సర్టిఫికెట్ల అవసరమని వాటి కోసం ప్రత్యేకంగా జగనన్న సురక్ష కార్యక్రమం పెట్టి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సుమారు వార్డులో 900 మందికి సర్టిఫికెట్లు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కార్పొరేటర్ గేదల లావణ్య నాగరాజు , సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ సమావేశం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న వివేకానంద ఫంక్షన్ హాల్లో ఆదివారం వర్కర్స్ ఇంటర్నేషనల్ మూడో క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్ 101వ గవర్నర్ ఉప్పలపాటి శుభ, ఏ హెచ్ ఎస్ వెంకట్రావు, డాక్టర్ డి డి నాయుడు ఏరియా ప్రెసిడెంట్ లక్ష్మీరెడ్డి డాక్టర్ విష్ణుమూర్తి సీహెచ్ జ్యోతి కేబినెట్ కార్యదర్శి ఎస్ ఐసాక్ సెక్రటరీ జనరల్ ఆర్ సత్యనారాయణ, ద్వారకానాథ్ ఎం రాంజి సీహెచ్ పద్మావతి ఈ మహిలక్ష్మి తో పాటు అనకాపల్లి వాకర్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లపు సాంబశివ , బీసెట్టి రామకృష్ణ, రాపేటి నారాయణరావు ఎల్లపు సత్యనారాయణ కర్రి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో కళ్యాణి అకాడమీ విద్యార్థులు నిర్వహించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది.

ఎట్టకేలకు పెరుగు బజారు రోడ్డుకు మోక్షం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎట్టకేలకు పట్టణంలోని పెరుగు బజారు రోడ్డు విస్తరణ పనులు సోమవారం జీవీఎంసీ పట్టింది చేపట్టింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు విస్తరణ పనులకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శ్రీకారం చుట్టింది. చినవాలుగు రోడ్డు జంక్షన్ నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు 50 అడుగులు రోడ్డుగా విస్తరింప చేయాలని జీవీఎంసీ నిర్మించి సర్వే నిర్వహించింది. ఈ రోడ్లో ఉన్న మూడింట 2 వంతుల మందికి పరిహారం కూడా చెల్లించారు. విస్తరణ పనులు చేపట్టేందుకు సన్నాహం అవుతున్న సమయంలో ఎన్నికలు రావడంతో విస్తరణ పనులకు బ్రేక్ పడింది. ప్రభుత్వం మారిపోవడంతో వైసిపి శాసనసభ్యుడు గుడివాడ అమర్నాథ్ రోడ్డు విస్తరణ చేపడతామని నిర్వాసితులు తో సమావేశం ఏర్పాటు చేశారు. 50 అడుగులు విస్తరించడానికి నిర్వాసితుల సమావేశంలో అమర్నాథ్ వారిని ఒప్పించారు. దీంతో రోడ్డు విస్తరణ పనులు జరిగి రద్దీగా ఉండే ఈ రోడ్లో ప్రయాణ సుగమం అవుతుందని పట్టణ ప్రజల భావించారు. అయితే విస్తరణ పనులు కార్యరూపం దాల్చలేదు. నాలుగు సంవత్సరాలుగా అధికార వైసిపి విస్తరణ పట్ల దృష్టి సారించలేదు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జీవీఎంసీ ప్రజాళిక అధికారులు హఠాత్తుగా విస్తరణ పనులు చేపట్టారు. రోడ్డు లోనున్న నిర్వాసితులకు విస్తరణ చేస్తున్నట్లు తెలియజేసి సోమవారం పరిహారం చెల్లించిన పట్టణాలను ముందుగా తొలగించి కార్యక్రమాన్ని చేపట్టారు. పరిహారం చెల్లించిన నిర్వాసితులకు ఆన్లైన్ డొర టి డి ఆర్ అందజేస్తామని జీవీఎంసీ అధికారులు తెలిపారు. పట్టణ పోలీసులు బందోబస్తు నడుమ జీవీఎంసీ విస్తరణ పనులు నిర్వహిస్తాండి. భవనాలు తొలగించిన తర్వాత రోడ్డు విస్తరణ కు ప్రతిపాదనలు రూపొందించి పనులు చేస్తామని అధికా రులు అంటున్నారు. ఏది ఏమైనా జీవీఎంసీ రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడం నిర్ణయం అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కొడుకు మృతి.. అవయవ దానం చేసి గొప్ప మనసు చాటుకున్న తల్లిదండ్రులు

దానాల్లోకెల్లా గొప్ప దానం అవయవదానం అని అంటుంటారు. ఎందుకంటే ఎవరైన చనిపోయాక వారి అవయవాలు దానం చేస్తే మరొకరి ప్రాణాలు కాపాడిన వాళ్లవుతారు. వాళ్లకి మళ్లీ పునర్జన్మను ఇచ్చిన వాళ్లవుతారు. అందుకోసమే కొంతమంది తాము చనిపోయిన అనంతరం తమ అవయవ దానం చేసేందుకు ముందుకు వస్తారు. ఇందుకు కోసం పలు ట్రస్టులతో ఒప్పందం కూడా చేసుకుంటారు. అలాగే మరికొందరు కూడా తమ కుటుంబీకుల్లో ఎవరైన మరణిస్తే అవయవ దానం చేస్తారు. అచ్చం ఇలాంటి ఘటనే తాజాగా చోటుచేసుకుంది. ఓ యువకుడు మరణించడంతో తన కుటుంబీకులు అతని అర్గాన్స్ దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా నిజాంపేట మండలం కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన సింగారం రాకేష్ (19) డిగ్రీ రెండవ ఏడాది చదువుతున్నాడు. అయితే ఈనెల 7న కామారెడ్డి జిల్లా బస్వాపూర్ సమీపంలో కారు బైకు ఢీకొన్న ఘటనలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతడ్ని హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూనే రాకేశ్ మృతి చెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. అయినప్పటికీ తన కుమారుడి మరణం మరో నలుగురికి వ్యక్తులకు ప్రాణదానం కావాలనే ఆలోచనతో అతని అవయవాలు దానం చేసేందుకు తన తల్లిదండ్రులు మంజుల, రాజు ముందుకు వచ్చారు. తమ కుమారుడి అవయవాలను జీవన్ దాన్ ట్రస్టుకు దానం చేసి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు.

విద్యార్థులకు ఉపయోగపడేలా కెరీర్ మాడ్యూల్‌ను అవిష్కరించిన కలెక్టర్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉపయోగపడేలా కెరీర్ మాడ్యూల్‌ను జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. అధికారులతో కలిసి సోమవారం స్పందన హాల్‌లో ఆవిష్కరించారు. భవిష్యత్ కెరీర్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకునేందుకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ మాడ్యూళ్లను అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో కేవిన్‌వీవిస్ అన్నపూర్ణ, స్టేట్ రిసోర్స్ పర్సన్ జీవీవీ సత్యనారాయణ, రైజ్ కన్వీనర్ జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సేవా రత్న పురస్కారానికి ఎంపికైన బెండపూడి ప్రసాద్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ కృతికా శుక్లా అధ్వర్యంలో కాకినాడ జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న రైజ్ (రెడీనెస్ ఇనిషియేటివ్ ఫర్ సిదువేషనల్ ఇంగ్లీష్) ద్వారా జీవీ ప్రసాద్ జిల్లా కోర్టు కోఆర్డినేటర్ గా అందిస్తున్న సేవలకు అరుదైన గౌరవం దక్కింది. కళామందిర్ ఫౌండేషన్ 15వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం జరిగిన ఉత్సవంలో సేవ రత్న అవార్డులను ప్రకటించారు.

తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో విశేష సేవలందిస్తూ పెద్దగా గుర్తింపునకు నోచుకోలేని అన్ సీన్ హీరోస్ ను ఐదుగురుని కళామందిర్ ఫౌండేషన్ వారు సేవారత్న అవార్డులు ఇచ్చి సత్కరించారు. దీనిలో భాగంగా ఆ ఫౌండేషన్ సెలక్షన్ కమిటీ కాకినాడ జిల్లాలో పేద తెలుగు విద్యార్థుల మధ్య అమెరికా తరహా ఇంగ్లీషు విద్యను అందిస్తున్న రైజ్ జిల్లా కోర్ట్ కోఆర్డినేటర్ యైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి.దొంతమూరు లో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేయుచున్న బెండపూడి ప్రసాద్ నుఎంపిక చేసింది తెలంగాణ రాష్ట్రం నుండి నలుగురు ఆంధ్ర ప్రదేశ్ నుండి జీవీ ప్రసాద్ గారు ఈ సేవా రత్న పురస్కారానికి ఎంపికయ్యారు. శుక్రవారం 7/ 7/ 2023 సాయంత్రం ఏడు గంటలకు ప్రధాన్ కన్వెన్షన్, గచ్చిబౌలి, హైదరాబాద్ నందు ఎందరో తెలంగాణ రాష్ట్ర నాయకులు సినీ ప్రముఖులు అతిథి మహారథుల సమక్షంలో కార్యక్రమం జరిగింది. కాకినాడ జిల్లా నుండి జీవీ ప్రసాద్ ను దుస్సాలువ, మెమెంటో, 50 వేలు నగదు బహుమతితో కళామందిర్ ఫౌండేషన్ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, డిఈఓ అన్నపూర్ణ జీవి ప్రసాద్ ను సోమవారం గ్రీవెన్స్ లో అభినందించారు.

అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, ఇంచార్జ్ జెడ్పీ సీఈవో ఎ.రమణా రెడ్డిబీ

ఇంచార్జ్ డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, విసి కార్పొరేషన్ ఉడీ ఎస్.పీ.ఎస్.సుబ్బలక్ష్మిలతో కలిసి హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులను కలెక్టరు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-416 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికాశుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలు అందివ్వాలన్నారు. అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచేలా గడువులోపు అర్జీలను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

"డయల్ యువర్ మేయర్" కు 11, "జగనన్నకు చెబుదాం" కు 116 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "డయల్ యువర్ మేయర్" కు 11, జగనన్నకు చెబుదాం(స్పందన)కు 116 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "డయల్ యువర్ మేయర్", "స్పందన" కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఆ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో 11 అర్జీలు వచ్చాయని, వాటిలో విభాగాల వారీగా ఇంజినీరింగ్ కు 05, టౌన్ ప్లానింగ్ కు 02, ప్రజా ఆరోగ్యపు విభాగానికి 02 యుసిడి కు 02 వచ్చాయన్నారు. అలాగే "జగనన్న కు చెబుదాం" లో మొత్తం116 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో ఒకటవ జోన్ కు 03, రెండవ జోన్ కు 17, మూడవ జోన్ కు 21, నాల్గవ జోన్ కు 16, ఐదవ జోన్ కు 12, ఆరవ జోనుకు 24, ఏడవ జోన్ కు 01, ఎనిమిదవ జోన్ కు 12, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 10 ఫిర్యాదులు, మొత్తము 116 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన %a% అక్కౌంట్స్ కు 02, రెవెన్యూ కు 09, ప్రజా ఆరోగ్యపు విభాగానికి 11, టౌన్ ప్లానింగ్ కు 44, ఇంజినీరింగ్ కు 37, యుసిడి కు 13 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

దీనిపై కమీషనర్ స్పందిస్తూ ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నది, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సీసీపీ సునీత, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డి.డి.హెచ్. దామోదరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ %a% ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, పి.ఓ.(యుసిడి) సూర్య కళ, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలి

విజయనగరం: జాతీయ రహదారుల నిర్మాణం వల్ల గ్రామస్తులకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, అధికారులను రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. విజయనగరం-రాజమండ్రి 516 ఇ జాతీయ రహదారి నిర్మాణం వల్ల తాటిపూడి, మధుపాడ, మనదనాపురం, కొత్తవెలగాడ, తామరాపల్లి తదితర సమీప గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై, కలెక్టర్ చాంబర్‌లో సోమవారం, రైతులు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల రైతుల సమస్యలను తెలుసుకున్నారు. జాతీయ రహదారి నిర్మాణం వల్ల మధుపాడ నుండి తాటిపూడి శివాలయానికి రోడ్డు లేకుండా పాయిందని, తాటిపూడి వద్ద ఏపీఎస్ఆర్ పురం కల్వర్టు మూసుకుపోయిందని, యుటిలిటీ రోడ్డు మూసుకుపోయాయని, కాలువ దెబ్బతిన్నదని, ఎప్రోచ్ రోడ్డు కావాలని, సీతమ్మచెరువు నుంచి వర్షపు నీరు బయటకు పోయే కాలువ మూసుకుపోయిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే బావన బంద నుంచి అదనపు నీరు వెళ్లే కాలువ పూర్తిగా మూసుకుపోయిందని, కొండతామరాపల్లి వద్దనున్న కాలువ కూడా పూర్తిగా మూసుకుపోయిందని వివరించారు.

అనంతరం మంత్రి బొత్స మాట్లాడుతూ, గ్రామస్తులు ప్రస్తావించిన సమస్యలన్నిటినీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు పోయేందుకు కాలువలను నిర్మించడానికి భూసేకరణ చేయాలని, అందుకు రైతులు కూడా సహకరించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి వైస్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎంఎల్సి డాక్టర్ పి.సురేష్‌బాబు, గజపతినగరం ఎంఎల్ఎ బొత్స అప్పలనరసయ్య, జెసి మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, గంట్యాడ జెడ్‌పిటిసి వర్రి నర్సింహమూర్తి, తాశిల్దార్ రాఘవ, డిటి స్వర్ణకుమార్, తాటిపూడి అయుకట్టుదారుల సంఘం అధ్యక్షులు బోలెం ఎర్రినాయుడు, తాటిపూడి సర్పంచ్ కొడెల ముత్యాలనాయుడు, మదనాపురం సర్పంచ్ జె.అప్పారావు, ఇతర నాయకులు, ఇరిగేషన్, సేషనల్ హైవేస్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

దేశంలోనే మన పలంటీర్ వ్యవస్థ అత్యుత్తమం

ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి, మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశంలోనే అత్యుత్తమైనదని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. వలంటీర్ అంటే ఆ కుటుంబాలకు చెందిన వ్యక్తేనని, అక్కడి 50 ఇళ్లలోని ఒకరని, బయట ఎక్కడనుంచో రాలేదని చెప్పారు. రాజకీయాల్లో ప్రభుత్వ విధానాలమీద, పాలన మీద విమర్శలు ఉండాలే తప్ప, ఇటువంటి అభ్యంతరకర మాటలు సరికాదని సూచించారు. విలువలు, వ్యక్తిత్వం లేనివారు రాజకీయాల్లోకి వస్తే ఇలాగే ఉంటుందని ధ్వజమెత్తారు. ఇలాంటి గాలిమాటలు ప్రజాస్వామ్యానికి నష్టం కల్గిస్తాయని పేర్కొన్నారు.

బటన్ నొక్కడం,ఫోటో దిగడం తప్ప అభివృద్ధి చేయడం జగన్ కి చేతకాదు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని,సంక్షేమం ముసుగులో ప్రభుత్వం అర్భాటం చేయడం తప్ప ప్రజలకు అదనంగా లబ్ధి చేకూర్చింది ఏమీ లేదని, బటన్ నొక్కడం, ఫోటో దిగడం తప్ప సీఎం జగన్ కు అభివృద్ధి చేయడం చేతకాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి,కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి ఎద్దేవా చేశారు.టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల పై ప్రచారంలో భాగంగా కాకినాడ రూరల్ మండలంలోని పి. వెంకటాపురం గ్రామంలో వస్తున్నా-మీ గ్రామానికి-మీ అనంతలక్ష్మి కార్యక్రమం నిర్వహించారు.ప్రతీ ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మభ్యపెడుతుందో వివరించారు. టీడీపి అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేలును తెలియజేసి మినీ మానిఫెస్టో కరపత్రాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత నాలుగేళ్లలో జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలంతా నరకయాతన అనుభవిస్తున్నారని, నమ్మి ఓట్లు వేసిన వారికి నరకం చూపిస్తున్నారని,జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని,అప్పులు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు.మోసపూరితమైన వాగ్దానాలతో అధికారం చేజిక్కించుకున్న జగన్ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండకడతామని చెప్పారు. మహానాడులో టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మానిఫెస్టో అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షించేలా ఉందని హర్షణీయేకాలు వ్యక్తం చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మహ శక్తి, అన్నదాత, యువగళం నిధి,బీసీ రక్షణ చట్టం,ఇంటింటికి త్రాగునీరు, పూర్ టు రిచ్ పథకాలో ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి సరాసరి రూ.1,22,000 అందబోతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ కో- ఆప్షన్స్ సభ్యులు మట్టా ప్రకాష్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వరరావు,బావిశెట్టి శ్రీను,కాళ్ళ శ్రీను,నరుకుర్తి ప్రసాద్,పడమటి వీరబాబు, కింతాడ శేఖర్, పిల్లి విజయ్ గోపాల్, కోడి సీతారామయ్య, కాకరపల్లి శ్యామ్, చల్మాజీ, బొజ్జ భవాని సాంబశివరావు, దొమ్మేటి వెంకటరమణా, పలివెల గాయత్రి, పెమ్మాడి శ్రీను, పెంకే వీరబాబు, కొమిరిశెట్టి. నర్సింగరావు, వాసంశెట్టి సత్తిబాబు, వెలగా.లోవరాజు,గంటా రమణ,గుత్తుల లక్ష్మి, భద్రం, కొల్లుబోయిన అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

బోళ్ళపాడు అవినీతి వీఆర్వో 'ఇంక్రిమెంట్' నిలిపివేత

ఇలాంటి అడ్డగోలు ఉద్యోగులను ఏరివేసి అదాయానికి మించిన ఆస్తులు స్వాధీనానికి పలువురి డిమాండ్

సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్

విజయవాడ, (ఆర్ఎన్ఐ): కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, బోళ్ళపాడు వి.ఆర్.ఓ బొప్పన గోపాల కృష్ణ " ఇంక్రిమెంట్" నిలిపివేత చేస్తూ, జిల్లా కలెక్టర్ ఏ. రాజబాబు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ ఏ. లక్ష్మణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరు ఈ ఉత్తర్వులు జారీ చేశారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

వివరాల్లోకి వెళితేతోట్లవల్లూరు మండలం యాకమూరు గ్రామ విఆర్ఓ గా ఉన్నప్పుడు బొప్పన గోపాలకృష్ణ విజయ వాడ ఆర్డీవో, తోట్లవల్లూరు తాసిల్దార్ సంతకాలను ఫోర్జరీ చేసి పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేయడం జరిగింది. 2018 లో అప్పటి కలెక్టరు లక్ష్మీకాంతం వి.ఆర్.ఓ గోపాల కృష్ణ పై, తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేయించటం జరిగింది. ఈ విషయమై విచారణ అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బి. చంద్రలీల ఆర్డీవో తాసిల్దారు సంతకాలని వీఆర్వో ఫోర్జరీ చేశారని 2022 సంవత్సరం సెప్టెంబర్ 22న కలెక్టర్ కి నివేదిక సమర్పించడం జరిగింది. ఈ మేరకు ఆయనకు ఇంక్రిమెంట్ కట్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ 1991 నిబంధనల మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేశారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ తెలియజేసారు.

ఇలా అనేకమంది క్రిందిస్తాయి ఉద్యోగులైన వి ఆర్ ఓ, ఆర్ ఐ లాంటి ఉద్యోగులు కొందరు పాస్ పుస్తకాలు జారీతో పాటు రియల్ ఎస్టేట్లకు ల్యాండ్ కన్వెర్షన్, పెద్దమనసుతో అందరికి పక్కా ఇల్లు వుండాలని జగనన్న కాలనీల్లో పేదలకు కేటాయించిన సెంటు భూమి కోసం అనేక చోట్ల ఆవాస యోగ్యం లేని అతి తక్కువ ధర కలిగిన భూములను కొందరితో కుమ్మక్కయ్ మూడు నుండి నాలుగు రెట్లు అధికధర చెల్లించటం ద్వారా ప్రభుత్వ అదాయానికి గండి కొట్టి కొందరు అవినితి పరులైన అధికారులు, ప్రజా ప్రతినిధుల కంటే కూడా భారీగా అర్జించి అక్రమాస్తులు కొన్న విషయం ఇలాంటి చిన్న స్థాయి ఉద్యోగులే కొన్నవిషయం పై ఏ సి బి అధికారులు దర్యాప్తు చేస్తే ఈ గొప్ప పథకానికి ఎలా గండి కొట్టారో తేట తెల్లమవుతుందని శ్రీనివాస్ గౌడ్ తో సహా పలువురు పేర్కొంటున్నారు. ఉద్యోగం రాకముందు తినేందుకు తిండి కూడా సరిగా లేని ఇలాంటి కొందరు కుబేరులయ్యేందుకు కొందరి నాయకులు, ఇతరుల అండదండలు మెండుగా ఉండటమేకాకా ఒకే చోట ఏళ్ల తరబడి పనిచెయ్యటం,ఒకవేళ తప్పనిసరై బదిలీ అయినా వెళ్ళిన చోట అక్టోపస్ లా అల్లుకోవటం మామూలైంది.

ఏతా వాతా పరిశీలిస్తే ఇలాంటి చిన్న స్థాయి ఉద్యోగులే ఉన్నతధికార్లు వారి సర్వీస్ లో కూడా పొందలేని ఆస్తులు కూడబెట్టి పట్టణాల్లో భవనాలు, పల్లెల్లో పంట పొలాలు భారీగా కొని అడ్డగోలు సంపాదనకు పాల్పడుతున్నారు. కారణం వారికి ఎక్కడ మెలికపెడితే కాళ్ళ బేరానికి వచ్చి చచ్చినట్టు ఆడింది ఇవ్వటం, రెండవది దీనితో పాటు పాపం పుణ్యం తెలియని అధికారులకు కూడా కొంత ఇవ్వాలని మరింత పింపే చసుళ్ళే ఈ అడ్డగోలు కి మూలం అని పేర్కొంటున్నారు.

ఇలా రెండుచేతులా సంపాదిస్తూ ప్రజల్లో ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న వారిపై దాడులు జరిపి సుపరిపాలన చేస్తున్న ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న వారి అక్రమ ఆస్తులు స్వాదీనం చేసుకుని, అలాంటి అవినీతి పరులను తొలగించాలని వారు కోరుతున్నారు.

ఉత్తరాంధ్ర బి.సి సంక్షేమ సంఘం ఆవిర్భావం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర బి.సి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, సభాధ్యక్షులు మొల్లి రమణ బాబు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విజయ రెసిడెన్సిలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు పాల్గొని కొత్త కార్యవర్గ సభ్యులు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొలి రమణబాబు వైస్ ప్రెసిడెంట్ పిల్లల శంకర్రావు సెక్రటరీ కృష్ణం నాయుడు మహిళా విభాగ అధ్యక్షులు ఉమా మహేశ్వరి. చెన్నాడా జగన్నాథరావు . సిమ్మా.. శ్రీనివాస్. మాస్వరపు వెంకయ్య నాయుడు. ఎలమంచిలి ప్రసాదు తో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘాన్ని ఏర్పాటు చేసిన రమణబాబు అభినందనీయుడన్నారు. బీసీ సంఘాలు చాలా ఉన్నాయని కానీ ఉండవలసినవి ఎన్ని సంఘాలని కాదు బీసీల ఐక్యతే ముఖ్యమని తెలిపారు. బీసీల హక్కుల కోసం బీసీ నాయకుడు ఒక పత్రిక దినేత కార్యలో అపీలు చేయబోతే ఆ పేపర్ పై సంతకం పెట్టడానికి కూడా ఒక బీసీ నాయకుడు కూడా ముందుకు రాని ఈ సంఘాలు ఎందుకని సభాముఖంగా ప్రశ్నించారు.

ముందు మనలో ధైర్యం ఉండాలని మనమంతా కలిసికట్టుగా ఉన్నప్పుడే రాష్ట్రానికైనా కేంద్రానికైనా బీసీల బలం తెలుస్తుంది అన్నారు. విడదీసే కులాల కార్పొరేషన్ కాకుండా ఒకటిగా చేసే బీసీ కార్పొరేషన్ ఒక్కటే ఏర్పాటు చేసి ప్రతి బీసీ కులానికి న్యాయం చేయవలసిన అవసరం ప్రభుత్వాలకు ఉందన్నారు.

ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బీసీ ఫెడరేషన్ నాయకులు ఎల్లురి పైడారావు మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం మనమంతా కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. మనమంతా ఒక తాటి మీదకు వచ్చినప్పుడే బీసీల బలం కేంద్ర రాష్ట్రాలకు తెలుస్తుంది అన్నారు. ముఖ్యంగా బీసీ గణాంకాలు జరగాలన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ కావాలని కోరారు.

సభాధ్యక్షులు రమణ బాబు, బైర ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బ్రహ్మనాయుడు మాట్లాడుతూ బీసీలంతా ఐక్యతగా ఉంటే మనం సాధించలేనిది ఏదీ లేదని మనమంతా ఒకటిగా ముందుకు నడిచినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ముందుగా సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు.

కార్యక్రమం అనంతరం అతిధులకు సన్మాన సత్కారాలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్జీవో నాయకులు బొడ్డేడ అప్పారావు, ముత్యాలముపాలెం సర్పంచ్ చింతకాయల ముత్యాలనాయుడు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఇన్చార్జి సమ్మి అప్పలరాజు, ఉత్తరాంధ్ర జిల్లాల వైస్ ప్రెసిడెంట్ పిల్లల శంకర్, కొండ్రపు కృష్ణ నాయుడు, ఉత్తరాంధ్ర మహిళా కార్యదర్శి కొండ్రపు ఉమామహేశ్వరి, అధిక సంఖ్యలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

కథారవళి ప్రథమ వార్షికోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు కథకులను ఒకచోట చేర్చి, కొత్త తరాన్ని ప్రోత్సహిస్తూ, కొత్త కలాలకి పదును పెడుతూ... మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అంతర్జాలం ద్వారా సేవలందించడానికి ఏర్పడిన "కథారవళి" సంస్థ ప్రథమ వార్షికోత్సవం, నేడు విశాఖపట్నం, పౌర గ్రంథాలయంలో జరిగింది. బెంగుళూరు లో ఓ ప్రముఖ బహుళ జాతీయ ఔషద సంస్థ లో ఉన్నతోద్యోగం చేస్తూ, అవిశ్రాంతంగా తెలుగు సాహితీ సేవలు అందిస్తున్న డి.యస్.వి. రామశర్మ గారు, తమ కుటుంబ సేవా సంస్థ శ్రీ దండెంరాజు ఫౌండేషన్ ద్వారా ఈ కథారవళి సంస్థని స్థాపించారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు వంటి రాష్ట్రాలలో నివసిస్తున్న అనేక మంది తెలుగు రచయితలు వచ్చి, పాల్గొన్న ఈ సమావేశం ఉదయం నుంచి సాయంత్రం. వరకు చాలా ఆహ్లాద కరమైన వాతావరణంలో జరిగింది. కథా రచయిత శ్రీ జె.పి. శర్మ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ప్రముఖ కథా, నవలా, రచయితలు ఎ.ఎస్. జగన్నాథ శర్మ, పి. చంద్రశేఖర ఆజాద్, శరత్ చంద్ర, డా. కొచ్చెర్లకోట జగదీష్, శ్రీమతి సి. హెచ్. సుశీలమ్మ ప్రముఖ పాత్రికే యులు, పత్రికా సంపాదకులు జి. వల్లీశ్వర్ పాల్గొన్నారు. సమకాలిన పరిస్థి తులలో తెలుగు సాహితీ పరిస్థితులను చర్చించిన ఈ సమా వేశంలో ప్రముఖ కథా, నవలా రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు గారికి 'కథాభీష్మ' బిరుదుతో సత్కరించారు. వారితో పాటు పలువురు కథా రచయితలకు కూడా బిరుదులతో సత్కరించారు. అనంతరం, ప్రముఖ కథారచయిత గుండాన జోగారావు అధ్యక్షతన జరిగిన సభలో తెలుగు రచనలకి సంబంధించి వివిధ విషయాల మీద చర్చలు జరిగాయి. అలాగే కొత్తగా రచనలు చేసేవారికి ప్రత్యేకంగా సలహాలు, మెలకువలు ప్రముఖ కథా రచయిత్రులు అందించారు. సుమారు నూరుమందికి పైగా పాల్గొన్న ఈ సమావేశం, తెలుగు కథారచయితలలో ఓ కొత్త ఉత్సాహం అందించిందని, సమాజాన్ని మేలుకొల్పుతూ, మెరుగైన కథలు వ్రాయడానికి తోడ్పడుతుందని, ఇలాంటి సమావేశాలు తరుచు జరగాలని... పలు వక్తలు అభిప్రాయపడ్డారు. రామశర్మగారి వందన సమర్పణతో సమావేశం దిగ్విజయంగా ముగిసింది.

విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వార్డులో "జగనన్న సురక్ష" క్యాంపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా "జగన్న సురక్ష" క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఈ రోజున విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వార్డు వాసుదేవనగర్ కమ్యూనిటీ హల్లో "జగనన్న సురక్ష" క్యాంపు జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్శ్రీ కె.కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో 45వార్డు అధ్యక్షులు పైడి రమణ,జోనల్ కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ,డిప్యూటీ తసీల్దార్ శ్రీనాథరావు, APD పద్మావతి,హరిపట్నాయక్, రాజు యాదవ్, బాబూరావు, ఆదిలక్ష్మి, సన్ని, దుర్గ, నాని, నాగరాజు, చిన్నారావు, గణపతి,ప్రభాకర్,నేపాల్ శ్రీను, నాయుడు, నరసరావు, హరి, సువర్ణ, సెంటమ్మ, యం.రామారావు, బి.రామారావు, లక్ష్మణరావు,ఇతర ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813,
7981904385

జిల్లా కలెక్టరుకు గొర్రె పిల్లలపెంపక కేంద్రం ఏర్పాటుకు వినతి పత్రాన్ని అందచేసిన ప్రకాశ్ యాదవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ గొర్రెలు మరియు మేకల అభివృద్ధి ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జి. ప్రకాశ్ యాదవ్ జిల్లా కలెక్టరు డా. ఏ మల్లికార్జున వారిని సోమవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్లో కలసి వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం జిల్లాలో గొర్రె పిల్లల పెంపక కేంద్రము ఏర్పాటు చేయుటకు గాను స్థలాన్ని కేటాయించవలసిందిగా కోరారు. స్థలం కేటాయిస్తే ఫెడరేషన్ ద్వారా గొర్రెల పెంపక దారులకు మేలురకపు విత్తనాల పొట్టెలు అభివృద్ధి చేసి పెంపకం దారులకు సరఫరా చేయడము ద్వారా రైతులు అధిక మాంసోత్పత్తి పొందవచ్చు. తద్వారా పెంపకం దారుల ఆర్థిక అభివృద్ధికి ఉపరుయోగ పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమములో ఉమ్మడి విశాఖ జిల్లా చైర్మన్ గంటా శ్రీరామ్, పచ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ A.V. క్రిష్ణ రావు, తూర్పు గోదావరి జిల్లా చైర్మన్ D.V.V. సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ సేవలో భాగంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంఅందచేసిన సత్యసాయి సేవా సంస్థలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భగవాన్ శ్రీ సత్య సత్యసాయి సేవా సంస్థలు, విశాఖ జిల్లా పిఏం పాలెం శ్రీ సత్య సాయి సేవా సమితి, ఎం వి పి శ్రీ సత్య సాయి సిటీ సేవా సమితుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మాతా శిశు సంరక్షణ సేవా కార్యక్రమం సేవ నేడు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం భక్తులందరూ సహకారంతో ప్రేమతో సుమారు 30 మంది గర్భిణీ స్త్రీలకు ఈరోజు పీఎం పాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పౌష్టికాహారం అంటే వివిధ రకాల పళ్ళు, శ్రీ సాయి ప్రోటీన్ పౌడర్, బిస్కెట్స్, భోజనం పాకెట్ల ఆహారం అందించడం జరిగింది. ఈనాటి ఈ సేవా కార్యక్రమంలో ఎం వి వి సిటీ శ్రీ సత్య సాయి మహిళా విభాగ వారు సుమారు 82 ఫుడ్ పాకెట్స్ మొట్టమొదటి నారాయణ సేవలో భాగంగా వారు అందించడం జరిగినది అదేవిధంగా పిఏం పాలెం శ్రీ సత్య సాయి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇది కాకుండా రోడ్లమీద ఉన్న నిరాశ్రయులకు భోజనం అందించడం జరిగింది.

Sugar Free
Fitearly
సడివయస్కులకు దివ్య శక్తి
फिट एर्ली
थकावट से सत्वर उपसमन

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయాప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశ్రితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813, Sudhakar : 7981904385.